Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక : 315 | పేజీలు 8 | వెల : 5 | గురువారం 17 ఏప్రిల్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...



# భారీగా పెరిగిన బంగారం ధరలు

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా చోటు-చేసుకుంటు-న్న వాణిజ్య మార్పులు భారత మార్కెట్‌పై భారీ ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఈ క్రమంలోనే దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం 24 క్యారెట్ల బంగారం ధరలు రూ.1,650 పెరిగి 10 గ్రాములకు రూ.98,100కు చేరాయి. ఇదే సమయంలో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర కూడా రూ.1,650 పెరిగి రూ.97,650 స్థాయికి చేరుకుంది. ఈ ధరలు ప్రస్తుతం ఆల్ -టైం గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అమెరికా-చైనా వాణిజ్య సంబంధాల్లో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అనేక మంది కూడా సురక్షితమైన బంగారం పెట్టు-బడులపైన ఫోకస్ చేస్తున్నారు.

అమెరికా, చైనా మధ్య గత కొన్ని రోజులుగా సుంకాల విషయంలో ఘర్షణ నెలకొన్న సంగతి తెలిసిందే. పరస్పరం టారిఫ్‌లు విధించుకోవడంతో పాటు ఎగుమతుల విషయంలోనూ ఆంక్షలు విధించుకుంటున్నాయి. ఈ అనిశ్చితులు కొనసాగుతున్నంత వరకు బంగారానికి డిమాండ్ కొనసాగుతుందని అనలిస్టులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు డాలర్ ఇండెక్స్ బలహీన పడడం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించొచ్చన్న ముందస్తు అంచనాలు కూడా బంగారం ధర పెరగడానికి కారణమని పేర్కొంటున్నారు.



2లో..


## భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు



2లో..

## తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

ఈదురుగాలులతో వానలు పడే అవకాశం



2లో..

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

కాంగ్రెస్ పర్యావరణ విధ్వంసాన్ని గుర్తించిన ధర్మాసనం

మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి


## నేటినుంచి భూభారతి అవగాహన సదస్సులు

నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రారంభించనున్న పొంగులేటి




2లో..



# రాష్ట్రాన్ని నిలబెట్టండి.. దేశం నిలబడుతుంది

**ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక దృష్టి సారించండి**

**గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల అప్పుల కుప్ప**

**అభివృద్ధి చేసుకుంటూనే ముందుకు సాగుతున్నాం**

**అమరావతి, పోలవరం, బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

**16వ ఆర్థిక సంఘం ప్రతినిధులతో చంద్రబాబు భేటీ**

అమరావతి: రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవాలని 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈరోజు చేసే ప్రతి సాయం అది భారత్‌ను నిలబెడుతుందని అన్నారు. రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం అందించాలని... స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వాలన్నారు. బుధవారం సచివాలయంలో ఆర్థిక సంఘం సభ్యులతో సీఎం న వ మా వే శ వ ం య్యా ర ం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం అధికారులకు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు స్వయంగా స్వాగతం పలికారు. ఇక, సచివాల యంలోని మొదటి బ్లాక్ లో ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు లాంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు-చేశారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శించి ఆర్థిక సంఘం బృందానికి వివరించారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. నేడు మీరు సాయం చేసి నిలబెడితే... రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని సీఎం కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 93 కేంద్ర పథకాల్లో 72 తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంసలు కురిపించింది. దీనిపై ప్రధానికి వివరించారా అని 16 ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలను ఉంచారు. అలాగే అమరావతి నిర్మాణంపై వీడియో ప్రజంటేషన్‌ను 16వ ఆర్థిక సంఘానికి చూపించారు. ఆపై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా దిగజారింది, ఏ విధంగా రాష్ట్రానికి 16వ సంఘం సాయం చేయాల్సి ఉంది అనే విషయాన్ని సీఎం వివరించారు. అలాగే కేంద్రం ఇచ్చే సాయం మరింత పెంచేలా సిఫార్సులు చేయాలని కోరారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వారికి సీఎం వివరించినట్లు తెలుస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై కూడా ఫైనాన్స్ కమిషన్ సభ్యులకు, చైర్మన్‌కు స్పెషన్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులు, వడ్డీలపై 16వ ఆర్థిక సంఘానికి వివరణ ఇచ్చారు. రాష్ట్ర విభజన వల్ల వచ్చిన నష్టం.. కేంద్ర సాయంపై ప్రధానంగా సీఎం చంద్రబాబు వివరించారు... ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఏపీని ఆర్థికంగా ఆదుకోవాల్సిన పరిస్థితిపై సీఎం చంద్రబాబు ప్రెజెంటేషన్ ఇచ్చారు.. గ్రామీణాభివృద్ధి.. పంచాయితీ రాజ్.. మున్సిపల్ శాఖలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సిఫార్సు చేయాల్సిందిగా సీఎం కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చేస్తోన్న సాయంతో కొంతముందుకు వెళుతున్నా.. గతంలో చేసిన

అప్పులు, వాటికి అవుతున్న వడ్డీలతో ప్రగతి రథం ముందుకు కదలడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి

రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్- 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు సీఎం చంద్రబాబు వివరించారు.. విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను వివరించారు. గత ఐదేళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని కోరారు సీఎం చంద్రబాబు నాయుడు.. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి లోకేష్ ఈ పాల్గొన్నారు.

# వక్ఫ్ రాజ్యాంగ బద్దతపై సుప్రీం విచారణ

**స్టే ఇవ్వడానికి సుప్రీం ధర్మాసనం నిరాకరణ**

**విచారణ నేటికి వాయిదా వేసిన ధర్మాసనం**



న్యూఢిల్లీ: వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. వక్ఫ్ చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం నిరాకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురుసభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్టరూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకికమైన స్వభాన్ని కలిగిఉందని చెప్పింది. అలాగే కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. ఈ మేరకు నోటీసులు జారీచేసింది. వందల ఏళ్లనాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడినుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటుచేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ చట్టం జాతీయస్థాయి పరిణామాలను కలిగి ఉందని, ఈ పిటిషన్లను హైకోర్టుకు రిఫర్ చేయొద్దని మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. వక్ఫ్ బై యూజర్ అనేది ఎప్పటినుంచో అమల్లో ఉన్న పద్ధతి అని మరో న్యాయవాది హుజేఫా అహ్మదీ వెల్లడించారు. మరోపక్క.. ప్రభుత్వం ఏర్పాటు- చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్రం కోర్టుకు వెల్లడించింది. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఇటీవల మోదీ సర్కారు ఆమోదించిన వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల పై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో 10 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్, టీఎంసి ఎంపీ మహువా మొయిత్ర, ఎస్పీ ఎంపీ జియా ఉర్ రెహమాన్, అర్జేడి ఎంపీ మనోజ్ కుమార్ ఝ, ఆప్ ఎమ్మెల్యే అమనాతుల్లా ఖాన్, మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హాసన్, వైసీపీ, డిఎంకె, టీవికే అధినేత విజయ్, సిపిఐ సహా కొన్ని ముస్లిం సంఘాలు ఉన్నాయి.

# వైఎస్ జగన్ పాపిరెడ్డిపల్లి పర్యటన పరిణామాలు.. కోపైలట్‌ను ప్రశ్నించిన పోలీసులు



ధర్మవరం: మాజీ సీఎం జగన్ ఈ నెల 8న రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో పర్యటించిన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద జరిగిన పరిణామాలపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఆ రోజు చోటుచేసుకున్న పరిణామాలపై వివరణ ఇచ్చేందుకు పైలట్, కోపైలట్ విచారణకు రావాల్సిందిగా పోలీసులు నోటీసులు ఇచ్చారు. దీనిలో భాగంగా కోపైలట్ శ్రేయస్ జైన్ బుధవారం విచారణకు హాజరయ్యారు. శ్రీసత్యసాయి జిల్లా సీకేపల్లిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) కార్యాలయంలో ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్, సీకేపల్లి సీఐ శ్రీధర్ కలిసి సుమారు నాలుగు గంటలపాటు శ్రేయస్ జైన్‌ను ప్రశ్నించారు. విచారణ పూర్తయ్యాక కోపైలట్ బెంగళూరు తిరిగి వెళ్లిపోయారు. తాము అడిగిన అన్ని ప్రశ్నలకు కోపైలట్ సమాధానం ఇచ్చారని సీఐ శ్రీధర్ తెలిపారు. సెలవులో ఉన్నందున పైలట్ అనిల్ కుమార్ విచారణకు హాజరుకాలేదని.. ఆయనకు మరోసారి నోటీసులు ఇవ్వనున్నట్లు సీఐ వెల్లడించారు.శ్రీసత్యసాయి జిల్లా పాపిరెడ్డిపల్లిలో హత్యకు గురైన వైకాపా కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిం చేందుకు జగన్ ఇటీవల గ్రామానికి వచ్చారు. వైకాపా ఆధ్వర్యంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. అక్కడ దిగిన వెంటనే వైకాపా శ్రేణులు బారికేడ్లను తోసుకొని జగన్‌ను చుట్టుముట్టాయి. ఈ సందర్భంగా హెలికాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతిందని, ప్రభుత్వం, పోలీసుల భద్రతా వైఫల్యంతోనే జరిగిందని వైకాపా నాయకులు ఆరోపించారు. తమ అధినేత హెలికాప్టర్‌లో వెళ్లే పరిస్థితి లేక రోడ్డుమార్గాన వెళ్లారని చెప్పారు. దీంతో హెలిప్యాడ్ వద్ద చోటుచేసుకున్న పరిణామాలపై నిగ్గు తేల్చేందుకు పోలీసులు పైలట్, కోపైలట్, కర్ణాటక రాష్ట్రం జక్కూరులోని నిర్వహణ సంస్థకు నోటీసులు అందజేశారు.

## భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

న్యూఢిల్లీ: భారత స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ముగిశాయి. బుధవారం ఉదయం గ్యాప్ డౌన్ తో స్టార్ట్ అయిన మార్కెట్లు-.. నిమిషాల వ్యవధిలోనే కోలుకొని బుల్ ర్యాలీ తీశాయి. మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 309.40 పాయింట్లు (0.40 శాతం) లాభంతో.. 77,044.29 వద్ద, నిఫ్టీ 108.65 పాయిం(0.47శాతం) లాభంతో.. 23,437.20 పాయింట్ల వద్ద నిలిచాయి. నిఫ్టీ రెండు వారాల గరిష్ట స్థాయిని తాకడం మరో విశేషం. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 738.25 పాయింట్లు-(1.41 శాతం) పెరిగి 53,117.75 వద్ద, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 371 పాయింట్లు- పెరిగి 52,345 వద్ద స్థిరపడటంతో మార్కెట్ సెంటిమెంట్ ఉత్సాహంగా ఉంది. ఈక్విటీ- బెంచ్‌మార్క్‌లు ఇవాల్టి సెషన్‌ను రోజు గరిష్ట స్థాయిలో ముగించడం మరో ఆసక్తికర అంశం. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగం షేర్లలో బలమైన కొనుగోళ్ల కారణంగా వరుసగా మూడవ రోజు లాభాలను నమోదు చేశాయి. దలాల్ స్ట్రీట్‌లో బ్యాంకులు ముందంజలో ఉన్నాయి. యాక్సిస్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నిఫ్టీ లాభాల్లో కీలక పాత్ర పోషించాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ 4-5శాతం ర్యాలీ తీసి మిడ్‌క్యాప్ సూచీలను ముందుకు తీసుకెళ్లాయి. నిన్న భారత స్టాక్ మార్కెట్లు భారీ స్థాయిలో పెరిగిన సంగతి తెలిసిందే. అదే ఊపును మార్కెట్లు- ఇవాళ వరుసగా మూడో రోజు కొనసాగించడం విశేషం. నిన్న మంగళవారం సెన్సెక్స్ 1,671.65 పాయింట్లు- లేదా 2.22 శాతం లాభంతో.. నిఫ్టీ 513.45 పాయింట్లు- లేదా 2.25 శాతం లాభంతో ముగిసిన సంగతి తెలిసిందే.

## తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

### ఈదురుగాలులతో వానలు పడే అవకాశం

**హైదరాబాద్:** తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడుతాయని తెలిపింది. కొన్ని జిల్లాల్లో బుధవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, మరికొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతోపాటు- ఉరుములు, మెరుపులతో
కూడిన వర్షం పడే సూచనలున్నాయని పేర్కొంది. రాగల మూడు రోజులు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందంది. నైరుతి బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టం నుంచి 1.5 కి.మీ.ఎత్తులో కొనసాగిన ఉపరితల ఆవర్తనం.. బలహీన పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. బుధవారం సైతం హైదరాబాద్ మహానగరంలో ఉదయం నుంచి ఎండలు మండిపోయాయి. మధ్యాహ్నం వరకు ఇదే పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందే. ఇక వాతావరణంలో తేమ శాతం బాగా తగ్గిపోయింది. ఇక నీటి ఎద్దడి సైతం ప్రజలను తీవ్ర ఇబ్బందికి గురి చేస్తోంది. గురువారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

**హైదరాబాద్:** కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైందో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బాధ్యత గల ప్రభుత్వం, కావాలనే సెలవు దినాల్లో బుల్‌డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు-. విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- తన రిపోర్టుతో కళ్లు తెరిపించింది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా వ్యవహరిస్తే సభ్య సమాజం, న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోవని.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ముందుకు వస్తాయని గతంలోనూ అనేక సార్లు నిరూపనైంది. ఈరోజు కూడా అదే జరిగింది. విధ్వంసమే విధానంగా సాగుతున్నది రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన.. నాడు హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చి అరాచకం. నేడు బుల్‌డోజర్లతో పర్యావరణ హననం. మాకు న్యాయస్థానాల మీద ఎంతో గౌరవం ఉంది. అందుకే బాధ్యతగా బిఆర్‌ఎస్ పార్టీ తరుపున సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ-కి నివేదిక ఇచ్చాం. ఆధారాలతో సహా వాస్తవాలు వివరించాం. వృక్షో రక్షతి రక్షిత అని పెద్దలంటే, వృక్షో భక్షతి అన్నట్లు-గా తయారైన రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకం కావాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## నేటినుంచి భూభారతి అవగాహన సదస్సులు

హైదరాబాద్: ధరణి స్థానంలో తీసుకుని వచ్చిన తెలంగాణ భూ భారతి కార్యక్రమం గురువారం నుంచి నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు కానుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న భూభారతి పైలట్ ప్రాజెక్టు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ప్రారంభించనున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డిలోని లింగంపేట, నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపురంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించనున్నారు.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మద్దూర్ మండలం ఖాజీపురంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాజెక్టు ప్రారంభించనున్నారు. అలాగే.. వికారాబాద్ జిల్లా పుదూరు గ్రామంలో జరిగే భూ భారతి




చట్టం అవగాహన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న భూ భారతి చట్టం అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, రెవెన్యూ అధికారులు పాల్గొననున్నారు. ఏప్రిల్ 17 నుంచి జూన్ 2 వరకు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించనుంది ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం ఇది. దీని ప్రయోజనం రాష్ట్రంలో భూ నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించడం , రైతులకు, పర్యావరణానికి అనుకూలంగా భూముల వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమం, తెలంగాణలో భూముల రిజిస్ట్రేషన్, భూమి చట్టాలు, ఆస్తి హక్కుల పునరుద్ధరణ వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేస్తుంది. భూ భారతి కార్యక్రమం ద్వారా, ప్రభుత్వమే భూముల ఖాతాలు, రికార్డులను సరికొత్తగా సృష్టించి వాటి మాలికల హక్కులను సులభంగా ప్రజలకు అందించేందుకు సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది రైతులకు భూములపై అనువైన పర్యవేక్షణను, కరెంట్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ అంశాలు వంటి వాటిపై అవగాహన కూడా పెంచుతుంది.

## ట్రంప్ సుంకాల ప్రభావంపై ఆలోచించాలి

### దేశీయంగా సన్నద్ధతను సంతరించాలి

### మేధావులు,రాజకీయ, ఆర్థికవేత్తలతో చర్చించాలి

**న్యూఢిల్లీ:** ట్రంప్ అమెరికా అధ్యక్షుడయ్యాక మన పరిస్థితి ఎలా ఉందో బేరీజు వేసుకునే సమయం వచ్చింది. నిరుద్యోగ భారతాన్ని ఇంకెంతో కాలం నెట్టుకు రావడం సాధ్యం కాదని మోడీ గుర్తించాలి. ఈ క్రమంలో అమెరికా ప్రభావంపై దేశీయంగా చర్చించాలి. మేధావులు, ఆర్థికవేత్తలు, విదేశీ నిపుణలతో పాటు రాజకీయనేతలో వరుసగా చర్చలు చేయాలి. ఇందులో సిగ్గుపడాల్సిన పనిలేదు.
విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం కూడా సరికాదు. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాథంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా.. గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు.సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్న తీరు సరికాదు. చంద్రబాబు లాంటి వారు
ఇప్పటికైనా స్పందించాలి. మోడీ విధానాలకు తందానా అనకుండా అంతర్గగత చర్చలకు పట్టుబట్టాలి. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోవడం మానుకోవాలి. ఆర్థిక ఉపద్రవం ముంచుకు వస్తున్న వేళ జాగ్రత్తలు తీసుకోవడంలో తప్పులేదు. దేశంలో నిరుద్యోగం 46 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడం తప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. జిఎస్టీ లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు



పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప
అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని,
సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. నల్లధనాన్ని తవ్వితీయ దమనే ప్రకటిత లక్ష్యాన్ని
సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. దీనిని గుర్తించి పన్నులను హేతుబద్ధీ కరించాలి. పోపుల డబ్బాలో కూడబెట్టుకున్న దానికి సైతం జిఎస్టీ కట్టే దరిద్రం దాపురించింది. అధికారం లోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ అమలు కాలేదు. ఈ క్రమంలో అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో విస్తృత చర్చ జరగాల్సి ఉంది.

## వరుసగా రెండోరోజూ ఈడి విచారణకు వాద్రా

### భర్త వెంట వచ్చిన ప్రియాంక గాంధీ

న్యూఢిల్లీ: హరియాణా భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా రాబర్ట్ వాద్రా వరుసగా రెండోరోజు ఇడి ముందు హాజరయ్యారు. ఇది కక్షపూరిత కేసని అన్నారు. ఎప్పుడో పాత కేసులో మళ్లీ ఇప్పుడు విచారణ ఏమిటని ప్రశ్నించారు. రాబర్ట్ వాద్రా బుధవారం మరోసారి ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఈసందర్భంగా ఆయన వెంట ప్రియాంక కూడా ఉన్నారు.
ఈ కేసుకు సంబంధించి వాద్రాకు ఈడీ మంగళవారం నోటీసులు జారీ చేసి తమముందు హాజరుకావాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. నోటీసులు అందిన అనంతరం ఆయన నడుచుకుంటూ కార్యాలయానికి వెళ్లారు. దాదాపు ఐదు గంటల పాటు- ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేయగా.. బుధవారం కూడా హాజరుకావాలని ఆదేశించారు. ఈక్రమంలోనే ఆయన తాజాగా ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఆయన వెంట ప్రియాంక కూడా ఉన్నారు. ఈసందర్భంగా వాద్రా లోపలికి వెళ్తుండగా ప్రియాంక ఆలింగనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం వాద్రాను అధికారులు విచారిస్తున్నారు. ప్రియాంక కార్యాలయంలోని వెయిటింగ్ రూమ్‌లో ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇదిలాఉండగా.. విచారణకు హాజరయ్యే సమయంలో వాద్రా ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఇది చాలా దురదృష్టకరం. ప్రభుత్వ తప్పిదాలను బయటకు చెప్పేవారిపై ఈడీతో సహా ఇతర ఏజెన్సీలు దాడులు చేస్తున్నాయి. దీన్ని దేశంలోని ప్రతిఒక్కరూ గమనిస్తున్నారు. ఈ ఏజెన్సీలపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ఇలా చేస్తున్నారు. నాపై చేస్తున్న తప్పుడు ఆరోపణలకు వ్యతిరేకంగా నేను పోరాటం చేస్తున్నా. అందుకే ఇది జరిగింది.
ప్రజలు నాతో ఉన్నారు. వారు నన్ను రాజకీయాల్లో చూడాలను కుంటున్నారని వాద్రా పేర్కొన్నారు. ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో గుర్గావ్‌లోని షికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లు-. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డీఎల్‌ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. డీఎల్‌ఎఫ్‌కు రూ.58 కోట్ల భారీ లాభంతో విక్రయించడంతో మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఈడీ విచారణ జరుపుతోంది.

## చైనా తెగువను చూసి నేర్చుకోవాలి !

అమెరికా ఆశలు గల్లంతవుతున్నాయి. అక్కడికి వెళ్లి ఉద్యోగాలు చేస్తామన్న భరోసా లేకుండా పోయింది. మనం అమెరికాతో ఎంత సన్నిహతంగా ఉన్నా ట్రంప్ మాత్రం మనలను శతృవులుగానే చూస్తున్నారు. విదేశాల్లో సైతం మాంద్యం ఆవరించింది. ట్రంప్ సుంకాల పుణ్యమా అని అమెరికాతో పాటు ప్రపంచంలో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం దాడి చేస్తోంది. ట్రంప్‌ను ఎదుర్కోవడంలో చైనా చూపిన తెగువ అభినందనీయం. అలాంటి ధైర్యం మనం చేయలేకపోతున్నాం. చైనా ప్రభుత్వం ఎగుమతుల కోసం కొత్త నియంత్రణ వ్యవస్థ, విధానాలను రూపొందిస్తోందని, కార్ల నుంచి క్షిపణుల దాకా అన్నింటి తయారీకి అవసరమయ్యే అయస్కాంతాల ఎగుమతుల్ని నిలిపేసినట్లు, అనేక చైనా ఓడరేవుల్లో షిప్‌మెంట్స్ ఉన్నట్లు ది న్యూయార్క్ టైమ్స్ నివేదిక తెలిపింది. నివేదికల ప్రకారం, కొత్త నియంత్రణ వ్యవస్థ అమలు లోకి వచ్చిన తర్వాత అమెరికన్ మిలిటరీ కాంట్రాక్టర్లతో సహా అన్ని కంపెనీలకు వస్తువులు చేరకుండా శాశ్వతంగా నిరోధించవచ్చని తెలుస్తోంది. అమెరికా చాలా వరకు చైనా దిగుమతుల పై ఆధారపడింది. దీంతో చైనా ట్రంప్ సుంకాలకు ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించింది. చైనా ప్రపంచంలోనే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌లో దాదాపుగా 90 శాతం ఉత్పత్తిని కలిగి ఉంది. ఇది రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాలు,ఎనర్జీ అండ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. రేర్ ఎర్త్ మూలకాల్లో 17ఉన్నాయి. సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, యట్రియం సంబంధిత వస్తువులతో సహా ఏడు వర్గాల మధ్యస్థ, భారీ అరుదైన ఎర్త్‌లను ఎగుమతి నియంత్రణ జాబితాలో ఉంచారు. ట్రంప్ సుంకాలు విధించానే చైనా బెంబేలెత్తి పోలేదు. ధీటుగా ప్రతీకార సుంకాలు విధించింది. అమెరికాకు అవసరమైన అనేక వస్తువుల ఎగుమతులను నిషేధించింది. దీంతో ఇప్పుడు ట్రంప్ గిలగిల కొట్టుకుంటున్నాడు. అలాంటి ధైర్యం మనం కూడా చేయాలి. కీలెరిగి వాత పెట్టాలి. ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా దౌత్యపరంగా హెచ్చరికలు చేయాలి. మనదేశం నుంచి కూడా అనేక రకాల వస్తువులను అమెరికా కొనుగోలు చేస్తోంది. అందులో అత్యంత ముఖ్యమైనవేవో ఉంటాయి. వాటి విషయంలో మనం కూడా చైనా లాగా మంకుపట్టాలి. అప్పుడు ట్రంప్ దిగివస్తాడు. అక్కడి భారతీయులకు కూడా ఇది ముఖ్యం. ఎందుకంటే దేశంలో ఇప్పటికే ఆహార ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉంది. అమెరికా సుంకాలు విధిస్తే మన విదేశీ మారక నిల్వలు పడిపోతాయి. ఇప్పటికే దేశీయంగా మన యువత నిరుద్యోగం ఎదుర్కొంటోంది. ఎలాగూ అమెరికాలో ఉద్యోగావకాశాలు తగ్గాయి. యూరప్ దేశాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. మనతిండి మనం తింటూ..మన పనులను మనం చేసుకుంటే స్వయం శక్తిని అవలంబించుకోవాలి. అదేపనిగా అమెరికా లాంటి దేశాలపై ఆధారపడకుండా చూసుకోవాలి. దేశంలో ప్రస్తుత పరిస్థితులును చర్చించాలి. ఆర్థికంగా అనేక విషయాలు చర్చించాల్సి ఉంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. నిరుద్యోగం ఇంతని చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు ధైర్యం దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. బ్‌ఆయంకుల రుణాలు కూడా తీల్చి పిప్పి చేస్తున్నాయి. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా
చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి నమూనా ఎలా అవుతుందన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్ కళ్లముందే వెక్కిరిస్తోంది. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. వారికి కనీస రక్షణా లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో దేశీయంగా ఉపాధి రంగాన్ని పరుగులు పెట్టించాలి. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందించే స్థాయికి వైద్యరంగం బలపడాలి. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా దేశంలో విధానాలు మారాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచు తామని బిజెపి చేసిన హామీలు అమలు చేసుకోవడానికిదే సరైన తరుణం. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాలను సరళీకరించాలి. ఈ క్రమంలో వ్యవసాయ ఎగుమతులు పెంచుకోవాలి. మనవద్ద పండుతున్న మిర్చి, పత్తి, పసుపు, అల్లం వంటి వాణిజ్య పంటలను ప్రపంచ దేశాలకు విరివిగా ఎగుమతి చేయడం ద్వారా ఆదాయాలను సమకూర్చు కోవాలి. ఇటీవల ఆక్వా ఎగగుమతులపై ట్రంప్ ప్రభావం పడింది. దానిపై దృష్టి సారించాలి. చైనా లాగా మానవవనరులను ఉపయోగించి వస్తూత్పత్తిని పెంచుకోవాలి. ప్రపంచ దేశాలపై ఆధారపడే విధానం పోవాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలోపతేం కాగలదు. నిరుద్యోగం సమిసి పోగలదు.

## చురుకుగా ధాన్యం కొనుగోళ్లు

హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్లపై విపక్ష బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని రాష్ట్రప్రభుత్వం తిప్పికొట్టడమే గాకుండా గణాంకాలతో ధాన్యం సేకరణపై స్పష్టతను ఇచ్చింది. గతంలో లాగా ప్రచార హడావిడి చేయడం లేదు. కెసిఆర్ హయాంలో ఊరూరా కొనుగోళ్లు అంటూ ఊదరగొట్టినా కొనుగోళ్లు అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టతను ఇచ్చారు. పౌరసరఫరాలశాఖ ధాన్యం సేకరణ దిశగా చురుకుగా ఏర్పాట్లు మొదలుపెట్టింది. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో అధికారులు రంగం సిద్దం చేశారు. గతంలో కెసిఆర్ పాలర పాలనలో కేంద్రంతో వివాదం ఏర్పడడంతో పాటు కొనుగోళ్ల వ్యవహారమంతా గందరగోళంగా మారడంతో ధాన్యం రైతులు తీవ్ర అయోమయానికి గురయ్యారు. ఎట్టకేలకు రేవంత్ ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంభించామని, మద్దతు ధరలకే కొంటామని ప్రకటించడమే కాకుండా ఆ దిశగా యంత్రాంగమంతా ఏర్పాట్లు చేయాలంటూ ఆదేశించింది. దీంతో అధికారులు ఇప్పటికే రూపొందించిన ప్రణాళిక ఆధారంగా ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఈ మేరకు పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ సాఫీగా సాగుతోంది. మరోవారం రోజుల్లోగా కోతలు మొదలుకానుండడమే కాకుండా ధాన్యమంతా చేతికి అంద బోతోంది. ప్రస్తుతం కొనుగోలు చేసే ధాన్యాన్ని నిల్వ వ్యవహారం కూడా అధికారులకు కత్తిమీద సాములా మారబోతోందం టున్నారు. కాగా సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమంగా జిల్లాలోకి ధాన్యం రాకుండా అడ్డుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీసారి ధాన్యాన్ని ఉంచేందుకు అవసరమయ్యే గోనే సంచుల కొరత తీవ్రమవుతున్న సంగతి తెలిసిందే. పంట కొనుగోలుకు అనుగుణంగా గోనెసంచులు అందుబాటులో
లేకపోతుండడం ఇబ్బందులకు కారణమవుతోంది. కొనుగోళ్ళు
ప్రారంభమైన కొద్దిరోజులకే గోనెసంచుల నిల్వలు అయిపోతున్న కారణంగా అధికారులు ఈ సంచుల కోసం నానా తంటాలు పడుతున్నారు. కాగా గోనే సంచులు సైతం బహిరంగ మార్కెట్‌లో అందుబాటులో ఉండడం లేదు. ప్రస్తుతం గోనే సంచుల వినియోగం కూడా తగ్గుముఖం పట్టడంతో వీటి ఉత్పత్తి పెద్దగా జరగడం లేదంటున్నారు. కేవలం ధాన్యంకోసం మాత్రం గోనె సంచుల అవసరం ఏర్పడుతోంది. ప్రతీఏటా పంటలను నిల్వ చేసేందుకు అవసరమయ్యే గిడ్డంగుల సౌకర్యం కొరతగా మారుతోంది.

## తిరుమల తులాభారం కానుకల గోల్‌మాల్

**తిరుమల:** గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తిరుమల శ్రీవారి ఆలయంలో భారీ స్కాం జరిగిందని, కోట్లాది రూపాయల తులాభారం కానుకలను ఇంటి దొంగలు కాజేసారని టీటీడీ పాలకమండలి
సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మీడియాతో మాట్లాడుతూ.. స్వామి వారికి మొక్కులు చెల్లింపులో భాగంగా భక్తులు వివిధ రూపంలో తులాభారం సమర్పిస్తారని, తులా భారం ద్వారా నిత్యం 10 లక్షల రూపాయలు.. కానుకలను భక్తులు సమర్పిస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో కోట్లాది రూపాయల తులా భారం కానుకలను స్వాహా చేశారన్నారు. తులా భారంలో అక్రమాలు జరిగినట్లు విజిలేన్స్ నివేదిక ఇస్తే.. అధికారులు తాత్కాలిక ఉద్యోగులను తొలగించి మిన్నకుండిపోయారని భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. తులా భారంలో అక్రమాలపై విజిలేన్స్ విచారణకు డిమాండ్ చేస్తున్నామన్నారు. శ్రీవారి ఆలయం వద్ద డ్రోన్ ఎగరడం.. నిఘా వైపల్యంగా భావిస్తున్నామన్నారు. భద్రతా సిబ్బంది కొరత వుందని.. సిబ్బందిని కూడా పెంచుతామని ఆయన తెలిపారు. త్వరలోనే యాంటీ డ్రోన్ టెక్నాలజీని తీసుకొస్తామని భానుప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. కాగా తిరుమల శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతంలో మంగళవారం డ్రోన్ ఎగరడం కలకలం రేపింది.
అత్యంత పవిత్రమైన, భద్రతాపరంగా కీలకమైన ఈ ప్రాంతంలో డ్రోన్ కెమెరాను అధికారులు గుర్తించారు. దీనికి సంబంధించి రాజస్థాన్‌కు చెందిన ఓ యూట్యూబర్‌ను తిరుమల విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన యూట్యూబర్ మంగళవారం దాదాపు పది నిమిషాల పాటు- శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాను వినియోగించినట్లు- తెలిసింది. అంతకుముందు, ఉదయం నుంచే ఆ వ్యక్తి తిరుమలలోని వివిధ ప్రదేశాలలో వీడియోలు చిత్రీకరిస్తున్నట్లు విజిలెన్స్ సిబ్బంది గుర్తించారు. డ్రోన్ గగనతలంలో ఎగురుతున్న విషయాన్ని గమనించిన విజిలెన్స్ సిబ్బంది తక్షణమే స్పందించారు. ప్రస్తుతం యూట్యూబర్ ను విచారిస్తున్నామని, డ్రోన్ కెమెరా మెమరీ కార్డును స్వాధీనం చేసుకొని అందులోని దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అధికారులు వెల్లడించారు.

Postall Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

# సంపాదకీయం

## చైనా తెగువను చూసి నేర్చుకోవాలి !


అమెరికా ఆశలు గల్లంతవుతున్నాయి. అక్కడికి వెళ్లి ఉద్యోగాలు చేస్తామన్న భరోసా లేకుండా పోయింది. మనం అమెరికాతో ఎంత సన్నిహతంగా ఉన్నా ట్రంప్ మాత్రం మనలను శత్రువులుగానే చూస్తున్నారు. విదేశాల్లో సైతం మాంద్యం ఆవరించింది. ట్రంప్ సుంకాల పుణ్యమా అని అమెరికాతో పాటు ప్రపంచంలో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం దాడి చేస్తోంది. ట్రంప్‌ను ఎదుర్కోవడంలో చైనా చూపిన తెగువ అభినందనీయం. అలాంటి ధైర్యం మనం చేయలేకపోతున్నాం. చైనా ప్రభుత్వం ఎగుమతుల కోసం కొత్త నియంత్రణ వ్యవస్థ, విధానాలను రూపొందిస్తోందని, కార్ల నుంచి క్షిపణుల దాకా అన్నింటి తయారీకి అవసరమయ్యే అయస్కాంతాల ఎగుమతుల్ని నిలిపేసినట్లు, అనేక చైనా ఓడరేవుల్లో షిప్‌మెంట్స్ ఉన్నట్లు ది న్యూయార్క్ టైమ్స్ నివేదిక తెలిపింది. నివేదికల ప్రకారం, కొత్త నియంత్రణ వ్యవస్థ అమలు లోకి వచ్చిన తర్వాత అమెరికన్ మిలిటరీ కాంట్రాక్టర్లతో సహా అన్ని కంపెనీలకు వస్తువులు చేరకుండా శాశ్వతంగా నిరోధించవచ్చని తెలుస్తోంది. అమెరికా చాలా వరకు చైనా దిగుమతుల పై ఆధారపడింది. దీంతో చైనా ట్రంప్ సుంకాలకు ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించింది. చైనా ప్రపంచంలోనే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌లో దాదాపుగా 90 శాతం ఉత్పత్తిని కలిగి ఉంది. ఇది రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాలు,ఎనర్జీ అండ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. రేర్ ఎర్త్ మూలకాల్లో 17ఉన్నాయి. సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, యట్రియం సంబంధిత వస్తువులతో సహా ఏడు వర్గాల మధ్యస్థ, భారీ అరుదైన ఎర్త్‌లను ఎగుమతి నియంత్రణ జాబితాలో ఉంచారు. ట్రంప్ సుంకాలు విధించానే చైనా బెంబేలెత్తి పోలేదు. ధీటుగా ప్రతీకార సుంకాలు విధించింది. అమెరికాకు అవసరమైన అనేక వస్తువుల ఎగుమతులను నిషేధించింది. దీంతో ఇప్పుడు ట్రంప్ గిలగిల కొట్టుకుంటున్నాడు. అలాంటి ధైర్యం మనం కూడా చేయాలి. కీలెరిగి వాత పెట్టాలి. ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా దౌత్యపరంగా హెచ్చరికలు చేయాలి. మనదేశం నుంచి కూడా అనేక రకాల వస్తువులను అమెరికా కొనుగోలు చేస్తోంది. అందులో అత్యంత ముఖ్యమైనవేవో ఉంటాయి. వాటి విషయంలో మనం కూడా చైనా లాగా మంకుపట్టాలి. అప్పుడు ట్రంప్ దిగివస్తాడు. అక్కడి భారతీయులకు కూడా ఇది ముఖ్యం. ఎందుకంటే దేశంలో ఇప్పటికే ఆహార ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉంది. అమెరికా సుంకాలు విధిస్తే మన విదేశీ మారక నిల్వలు పడిపోతాయి. ఇప్పటికే దేశీయంగా మన యువత నిరుద్యోగం ఎదుర్కొంటోంది. ఎలాగూ అమెరికాలో ఉద్యోగావకాశాలు తగ్గాయి. యూరప్ దేశాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. మనతిండి మనం తింటూ..మన పనులను మనం చేసుకుంటే స్వయం శక్తిని అవలంబించుకోవాలి. అదేపనిగా అమెరికా లాంటి దేశాలపై ఆధారపడకుండా చూసుకోవాలి. దేశంలో ప్రస్తుత పరిస్థితులును చర్చించాలి. ఆర్థికంగా అనేక విషయాలు చర్చించాల్సి ఉంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. నిరుద్యోగం ఇంతని చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు ధైర్యం దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. బ్ఆయంకుల రుణాలు కూడా తీల్చి పిప్పి చేస్తున్నాయి. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా

చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్దికి నమూనా ఎలా అవుతుందన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్ కళ్లముందే వెక్కిరిస్తోంది. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. వారికి కనీస రక్షణా లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో దేశీయంగా ఉపాధి రంగాన్ని పరుగులు పెట్టించాలి. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందించే స్థాయికి వైద్యరంగం బలపడాలి. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా దేశంలో విధానాలు మారాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచు తామని బిజెపి చేసిన హామీలు అమలు చేసుకోవడానికిదే సరైన తరుణం. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాలను సరళీకరించాలి. ఈ క్రమంలో వ్యవసాయ ఎగుమతులు పెంచుకోవాలి. మనవద్ద పండుతున్న మిర్చి, పత్తి, పసుపు, అల్లం వంటి వాణిజ్య పంటలను ప్రపంచ దేశాలకు విరివిగా ఎగుమతి చేయడం ద్వారా ఆదాయాలను సమకూర్చు కోవాలి. ఇటీవల ఆక్వా ఎగగుమతులపై ట్రంప్ ప్రభావం పడింది. దానిపై దృష్టి సారించాలి. చైనా లాగా మానవవనరులను ఉపయోగించి వస్తూత్పత్తిని పెంచుకోవాలి. ప్రపంచ దేశాలపై ఆధారపడే విధానం పోవాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలోపతేం కాగలదు. నిరుద్యోగం సమసి పోగలదు. చైనా తరహాలో కఠినంగా సాగితేనే ఇది సాధ్యమని గుర్తించాలి.

# సి.బెళగల్ నూతన ఎస్సైగా పరమేష్ నాయక్

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 16**

సి.బెళగల్ మండల నూతన ఎస్సైగా ఎం.పరమేష్ నాయక్ బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. పరమేష్ నాయక్ నంద్యాల జిల్లా బేతంచెర్ల గ్రామానికి చెందిన బాలు నాయక్, వెంకటి బాయ్ ల కుమారుడు. పరమేష్ నాయక్ గతంలో మంత్రాలయం మండలంలో గతంలో ఐదు నెలల పాటు ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించారు. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బదిలీలలో భాగంగా పరమేష్ నాయక్ కర్నూల్ వి.ఆర్ నుండి సి.బెళగల్ మండల కేంద్రానికి బదిలీ అయ్యారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎం.తిమ్మారెడ్డి కర్నూల్-1 కు బదిలీ అయ్యారు. నూతన ఎస్సై పరమేష్ నాయక్ పోలీస్ సిబ్బంది పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు.



# ఈ నెల ఏప్రిల్ 17న (నేడు) రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం 16 వ ఫైనాన్స్ కమిషన్ జిల్లాకు రాక

**16 వ ఫైనాన్స్ కమిషన్ తిరుపతి జిల్లా పర్యటన విధులు కేటాయించబడిన అధికారులు ఏర్పాట్లు పక్కాగా బాధ్యతగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్ 16:**

ఈ నెల ఏప్రిల్ 17న రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం 16 వ ఫైనాన్స్ కమిషన్ జిల్లాకు రానుందని, విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతగా చేపట్టాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు.16వ ఆర్థిక కమిషన్ చైర్మన్ డా.అరవింద్ పనగారియా గారు, వారితో పాటు 15 మంది సభ్యులతో కూడిన 16వ ఆర్థిక కమిషన్ ఏప్రిల్ 17 న ఉదయం విజయవాడ నుండి బయలుదేరి 11 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని 11.30 గంటలకు తాజ్ హోటల్ చేరుకొని మధ్యాహ్నం భోజన అనంతరం తాజ్ హోటల్ నుండి 2 గం.లకు బయల్దేరి తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకుని మధ్యాహ్నం 2.30 గంటల నుండి 3.15 గంటల వరకు గ్రామీణ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నం 3.15 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్బన్ స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశమైతారని, సాయంత్రం 4 గం.ల నుండి 4.45 గం.ల వరకు వాణిజ్య మరియు పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమవుతారని తెలిపారు. అనంతరం తాజ్ హోటల్ చేరుకుని స్వల్ప విశ్రాంతి అనంతరం తిరుమలకు బయల్దేరి రాత్రి 7.30 గ.లకు అతిథి గృహం చేరుకొని రాత్రి బస చేసి మరుసటి దినం 18 వ తేదీన ఉదయం శ్రీవారి దర్శనం అనంతరం ఉదయం 5.30 గం.లకు రేణిగుంట విమానాశ్రయానికి బయల్దేరి వెళ్లి అక్కడ అల్పాహారం అనంతరం 9గం.లకు ఢిల్లీ కి తిరుగు ప్రయాణం కానున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ గారు జెసి శుభం బన్సల్ తో కలిసి సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17న విమానాశ్రయానికి చేరుకునే 16 వ ఆర్థిక కమిషన్ చైర్మన్ గారికి, సభ్యులు, డెలిగేట్స్ కు రిసీవింగ్, ప్రోటోకాల్ అంశాలను జాగ్రత్తగా విధులు కేటాయించబడిన అధికారులు చేపట్టాలని సూచించారు. లైజన్ అధికారులు వారి సంబంధిత కమిషన్ సభ్యులతో ముందస్తుగా మాట్లాడి వాహనాలు, వసతి తదితర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు.
మీటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. వివిధ శాఖల కార్యదర్శులు,
రాష్ట్ర ఉన్నతాధికారులు కూడా రానున్నారని సంబంధిత అధికారులందరూ అన్ని ఏర్పాట్లు పక్కాగా బాధ్యతగా చేపట్టాలని ఆదేశించారు. ఈ వర్చువల్ సమావేశంలో తిరుపతి మునిసిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, ఆర్డీవో తిరుపతి రామ్మోహన్, శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీల వేదనపై ప్రభుత్వానికి చలనం లేదంటే ఉద్యమమే మా మార్గం!"

**-వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి**

**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఏప్రిల్ 16 బుధవారం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు ఉపాధి కూలీలకు జరిగిన అన్యాయం గురించి మన ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని మూడు మండలాలు నందవరం, ఎమ్మిగనూరు, గోనెగండ్లల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (NREGS) కింద పనిచేసిన వేలాది మంది కూలీలు, గత మూడు నెలలుగా వేతనాలు లేక తీవ్రంగా బాధపడుతున్నారు.ఎండలను లెక్క చేయకుండా రోజూ కూలీలు పనులకు హాజరవుతున్నారు. మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన వారు కేవలం ఈ ఉపాధి పనులపై ఆధారపడుతూ తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారు. కానీ వారు చేసిన పనులకు వేతనాలు మాత్రం ఈ కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించలేదంటే, అది ఎంత దారుణమైన వైఫల్యమో ప్రజలందరికీ తెలుసాలి. నందవరం, ఎమ్మిగనూరు, గొనెగండ్ల మండలాల్లో దాదాపు రూ.3 కోట్లు పైగా ఉపాధి కూలీల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. వేతనాలు లేకపోవడంతో పేదలు కుటుంబాల్ని పోషించలేని స్థితిలో జీవనం గడుపుతున్నారు.ఈ ప్రభుత్వం గర్వంతో ప్రచారాలు చేసుకుంటూ... పేదల కష్టాన్ని పూర్తిగా విస్మరించింది.ఇది కేవలం నియోజకవర్గ స్థాయి సమస్య కాదు ఇది రాష్ట్రవ్యాప్తంగా వందలాది గ్రామాల్లోని ఉపాధి కూలీల సమస్య. పథకాలు ఉండాలి కానీ వాటి అమలులో న్యాయం జరగాలి. వేతనాల డబ్బులు కేంద్రం నుంచి వచ్చినా సరే, రాష్ట్ర ప్రభుత్వం వాటిని పేదలకు చెల్లించకపోవడం అత్యంత బాధాకరం.కాబట్టి, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఉపాధి వేతనాలను విడుదల చేయాలి. లేకపోతే ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాలతో, నందవరం, ఎమ్మిగనూరు, గోనెగండ్ల మండల ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఉపాధి కూలీలతో కలిసి భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తాం. కూటమి ప్రభుత్వ తీరును ప్రజల ముందుకు తేవడం మా బాధ్యతగా భావిస్తున్నాంపేదల కష్టాన్ని విస్మరించిన ఈ దుష్ట కూటమి ప్రభుత్వం తన బాధ్యతను గుర్తించాలి. లేకపోతే ప్రజల ఆగ్రహానికి తలొగ్గాల్సిందే.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రాఘవరెడ్డి సోమశేఖర్ రెడ్డి తారకరాముడు రాజు తదితరులు పాల్గొనడం జరిగిందివిరుపాక్షి రెడ్డిరాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



# ట్రంప్ సుంకాల ప్రభావంపై ఆలోచించాలి

**దేశీయంగా సన్నద్దతను సంతరించాలి**

**మేధావులు,రాజకీయ, ఆర్థికవేత్తలతో చర్చించాలి**

న్యూఢిల్లీ: ట్రంప్ అమెరికా అధ్యక్షుడయ్యాక మన పరిస్థితి ఎలా ఉందో బేరీజు వేసుకునే సమయం వచ్చింది. నిరుద్యోగ భారతాన్ని ఇంకెంతో కాలం నెట్టుకు రావడం సాధ్యం కాదని మోడీ గుర్తించాలి. ఈ క్రమంలో అమెరికా ప్రభావంపై దేశీయంగా చర్చించాలి. మేధావులు, ఆర్థికవేత్తలు, విదేశీ నిపుణలతో పాటు రాజకీయనేతలో వరుసగా చర్చలు చేయాలి. ఇందులో సిగ్గుపడాల్సిన పనిలేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం కూడా సరికాదు. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా.. గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు.సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్న తీరు సరికాదు. చంద్రబాబు లాంటి వారు
ఇప్పటికైనా స్పందించాలి. మోడీ విధానాలకు తందానా అనకుండా అంతర్గగత చర్చలకు పట్టుబట్టాలి. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోవడం మానుకోవాలి. ఆర్థిక ఉపద్రవం ముంచుకు వస్తున్న వేళ జాగ్రత్తలు తీసుకోవడంలో తప్పులేదు. దేశంలో నిరుద్యోగం 46 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడం తప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. జిఎస్టీ లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. నల్లధనాన్ని తవ్వితీయ దమనే ప్రకటిత లక్ష్యాన్ని సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. దీనిని గుర్తించి పన్నులను హేతుబద్దీ కరించాలి. పోపుల డబ్బాలో కూడబెట్టుకున్న దానికి సైతం జిఎస్టీ కట్టే దరిద్రం దాపురించింది. అధికారం లోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు.

# వేసవి దృశ్య త్రాగునీటిపై దృష్టి సారించండి: ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 16**



సి.బెళగల్ మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అధ్యక్షుడు బొంతల మున్నెప్ప అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాణెమ్మ మాట్లాడుతూ గత మూడు నెలల కాలంలో మండలంలో జరిగిన పలు అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తహసిల్దార్ పురుషోత్తముడు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 41 మంది రేషన్ డీలర్లు ఉన్నారని 11మంది ఎండియూ ఆపరేటర్లు ఉన్నారని వారు ప్రజలకు అందించే నిత్యవసర సరుకుల గురించి వివరించారు. అలాగే ఇప్పటి వరకు 8 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించామని, ఒకటి,రెండు రోజుల్లో సి.బెళగల్ గ్రామ పంచాయతీలో కూడా రీ సర్వే ముగుస్తుందని, అలాగే వచ్చే వారం నుంచి బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో రీ సర్వే నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ మాట్లాడుతూ రబీ సీజన్లో పండించిన కంది పంట ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా క్వింటంకు 7500 రూపాయలు చెల్లించి కొనుగోలు చేసిందని, ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 1030 క్వింటాల కందులు కొనుగోలు చేసిందని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేస్తున్నామని,ఇప్పటివరకు 82 శాతం రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేశామని, తద్వారా రైతుకు 11 అంకెల గల ఒక యూనిట్ వస్తుందని, తద్వారా ప్రభుత్వాన్ని నుంచి వచ్చే ప్రతి పథకం అమలవుతుందని తెలిపారు. అనంతరం హార్టికల్చర్ అధికారులు మాట్లాడుతూ మండలంలో ఆయిల్ ఫామ్ సాగులు చేపడుతున్నామని, ఎండుమిరప స్టోరేజ్ కు, ఉల్లి గోడౌన్ల నిర్మాణానికి ప్రభుత్వంకు నివేదిక పంపించామని, రాయితీ ద్వారా క్యారెట్ క్లీనింగ్ మిషన్ ను అందిస్తామని తెలిపారు. అనంతరం పిఆర్ఏఈ ప్రకాష్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా 39 సిసి రోడ్లు నిర్మించామని, రెండో విడతగా 11 సిసి రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. అనంతరం పోలకల్ ఎంపిటీసీ సభ్యురాలు అల్లిరాణెమ్మ పోలకల్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. యనగండ్ల ఎంపిటీసీ తిమ్మలమ్మ గ్రామంలో త్రాగడానికి నీరు, విద్యుత్ స్తంభాలకు బల్బులు వేయించాలని ఎమ్మెల్యే దస్తగిరికి వినతి పత్రం అందజేశారు. అలాగే గుండ్రేవుల ఎంపిటిసి నూర్జహాన్ గ్రామంలో పాతకాలం నుండి కొత్త కాలానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బొగుల దస్తగిరి మాట్లాడుతూ వేసవి కాలం దృశ్య ప్రజల త్రాగునీటి అవసరాలపై దృష్టి సారించాలని, అలాగే గత సంవత్సరంలో మాదిరి కాకుండా ఈ సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంపొందించాలని తెలిపారు. సి.బెళగల్ గ్రామం నుండి చెరువు పల్లె మీదుగా సంగాల గ్రామం వరకు బి.టి రోడ్డును పునర్ నిర్మించాలని, అలాగే ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేపట్టి వలసలు నివారించాలని అధికారులకు సూచించారు. అలాగే సి.బెళగల్ గ్రామపంచాయతీలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్
నుండి కొటార్మిట స్కూల్ వరకు సిసి రోడ్డు మరియు డ్రైనేజీ ఏర్పాటు చేయాలని మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తల చేత సభ్యులకు టీలు, కాఫీలు, అందించడం ఆశ్చర్యకరం.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఎంపీపీ బొంతల మున్నెప్ప, ఎంపీడీఓ రాణెమ్మ, తహసిల్దార్ పురుషోత్తముడు, ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి, మరియు మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యంలో మహిళలు రాణించి ఆర్థికంగా బలపడాలి.




**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 16.**



మహిళలు వృతి నైపుణ్య శిక్షణ కార్యక్రమాల్లో రాణించి, ఆర్థికంగా బలపడాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి లోని ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్ (ఈ సి ఎల్) శ్రీకాళహస్తి పైప్స్ కంపెనీ ఆధ్వర్యంలో మహిళల కోసం నిర్వహించిన వృతి నైపుణ్య శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన బ్యూటీషియన్ కోర్సు ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంస్థ సమాజం పట్ల సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈసిఎల్ సంస్థ వారు తమ పరిసర ప్రాంతాల్లోని మహిళలకు వృతి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. నేటి మహిళలు విద్యతో పాటు స్వయం సమృద్ధి మరియు ఆర్థిక పరిపుష్టి సాధించాలని అన్నారు. అందులో భాగంగా మహిళలు టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులు వంటివి నేర్చుకోవాలని అన్నారు. అప్పుడే ఆర్థికంగా ఎదుగుదల సాధిస్తారని అన్నారు. ప్రస్తుతం బ్యూటీషియన్ కోర్సులకు మంచి డిమాండ్ ఉందని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డిజిటల్ మీడియా ద్వారా మనం చేసే ఉత్పత్తులను విరివిగా ప్రచారం చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే వారి పిల్లలను మంచి విద్యతో పెంచి, మంచి రేపటి కోసం వారిని శక్తివంతం చేసే అవకాశం ఉందని అన్నారు. ప్రతి మహిళా ఖచ్చితంగా డిగ్రీ వరకైనా చదువుకోవాలని అన్నారు. కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ తమ సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు వంటి వాటిలో మహిళలకు శిక్షణ ఇస్తున్నామని అన్నారు. పారిశ్రామిక వినియోగం కోసం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ నుండి నీటిని తీసుకుంటున్నామని అన్నారు. దీని వలన ఈ ప్రాంతంలో భూగర్భ జల స్థాయిని పెంచడానికి, రైతుల వ్యవసాయానికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. కంపెనీ జనరల్ మేనేజర్ దొరైరాజ్ మాట్లాడుతూ, శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలలో జీవనోపాధిని, ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మహిళలు ఆర్థికంగా ఎదగడం కోసం స్వయం ఉపాధి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు.
కంపెనీ ఎదుగుదలతో పాటు ప్రజల ఎదుగుదల ముఖ్యం అనే ఒక నినాదంతో ముందుకు సాగుతున్నామని
అన్నారు. అనంతరం తిరుపతి నగరపాలక సంస్థ నుండి కంపెనీ తీసుకుంటున్న మురుగునీటి శుద్ధి చేసే ప్లాంట్ పరిశీలించారు. తిరుపతి నుండి నీరు ఎలా వస్తున్నాయి, వాటిని తిరిగి ఇక్కడ ఎలా శుద్ధి చేస్తున్నారు చేస్తున్నారు, ఏ ఏ విభాగాలకు నీటిని ఎలా వినియోగిస్తున్నారు అనే విషయాలను విపులంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ అందజేసి, కంపెనీ ఆవరణంలో కమిషనర్ ఎన్.మౌర్య ప్రతినిధులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి ఓ ఓ రాజీవ్ ప్రకాశ్, మహిళలు పాల్గొన్నారు.

# వక్ఫ్ భూములను దోచుకునే కుట్ర

## సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి: సిపిఐ కాంగ్రెస్

## సర్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు ఏప్రిల్ 16 బుధవారం పట్టణంలో బుధవారం రోజున సిపిఐ,కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా అధ్యక్షత వహించారు.
లిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సిపిఐ పట్టణ కార్యదర్శి జి,రంగన్న, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసిం వలి పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల ముందు 'సబ్ కా వికాస్,సబ్ కా సాత్' అని చెప్పిన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిక ముస్లిము మైనారిటీలపై కక్ష సాధింపు చర్యలు చేస్తోందని విమర్శించారు.ఇందుకు ట్రిపుల్ తలాక్, 370 ఆర్టికల్ రద్దు,సిఏఏ,ఇప్పుడు వక్ఫ్ బోర్డు వంటివి ఉదాహరణ అని చెప్పారు. బ్రిటిష్ కాలం నుంచి ఉన్న వక్ఫ్ బోర్డును రద్దు చేసి ముస్లిముల మనోభావాలను వెబ్బతీసిందని, ఆ ఆస్తులు ప్రభుత్వానికో లేదా ఏ సంస్థకో చెందినవి కావని, ముస్లిముల అభివృద్ధి కోసం పూర్వీకులు దానధర్మాలు చేసి ఇచ్చిన ఆస్తులని స్పష్టం చేశారు. ఈ ఆస్తులపై బిటిపి ప్రభుత్వం కన్నేసిందని, సవరణ పేరుతో వాటిని దోచుకోవాలని కుట్ర పన్నుతోందని తెలిపారు. ఈ చట్టానికి మద్దతు తెలిపిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని పృదని హెచ్చరించారు. ముస్లిములకు రక్షణగా ఉంటామని ఎన్నికలకు ముందు చెప్పి, ఇప్పుడు వెన్నుపోటు పొడవడం బాధాకరమని అన్నారు. స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది ముస్లిము పండితులు, ఉలమాలు, మేధావులు ప్రాణాలర్పించారని, ఆ చరిత్రను బిజెపి ఒకసారి చదువుకోవాలని సూచించారు. ఇప్పటికే కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, జార?ండ్ రాష్ట్రాలు ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపునరాలోచించి వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దాదావలి,కాజా, తిమ్మ గురుడు, ఇస్మాయిల్,మాలిక్, నరసింహులు,వెంకటేష్, ఖాదర్,అజార్,నాగ్ముద్దీన్, అబ్దుల్లా,ఎల్లప్ప,నాగరాజు, విష్ణు,శేఖర్,
కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యువై జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఆసిఫ్, హజరత్ అలీ, షబ్బీర్, వెల్ఫేర్ ఇండియా పట్టణ కార్యదర్శి అబ్దుల్ హకీం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి టీడీపిలో చేరికలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**






## వైసీపీని వీడి టీడీపీలో భారీ చేరికలు

## ఎమ్మెల్యే బీవీ సమక్షంలో టీడీపిలో చేరిన 2 వేల మంది

ఎమ్మిగనూరు ఏప్రిల్ 16 బుధవారం బిలికూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి టీడీపీలోకి వైసీపీ నాయకులు చేరుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో వైసీపీ పార్టీకు చెందిన మల్లెల గ్రూప్స్ అధినేత మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ గట్టు హసీనా, గట్టు ఖాజా, తెలుగు రాముడు, సురేష్ చౌదరి మోనే శ్రీరాములు, మాల రాజేష్, మాజీ కౌన్సిలర్ లచ్చన్న, రవి, నరేష్ కదిరికోట అనిల్ కుమార్, మర మోహన్ వీరితోపాటు వారి అనుచరులు దాదాపు 2000 మంది టీడీపీ తీర్థం తీసుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వారిని పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చేస్తున్న నియోజకవర్గం అభివృద్ధిని చూసి పార్టీలోని చేరుతున్నామని, నమ్ముకున్న వారిని న్యాయం జరగాలంటే ఒక్క బీవీ కుటుంబంతోనే సాధ్యం అవుతుందని నమ్మకం ఉందన్నారు. వారు చేస్తున్న మంచి పనులకు తాము తోడుగా నిలిచేందుకు పార్టీలోకి చేరామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా గెలిచేందుకు పార్టీలకు వచ్చిన వారికి ఆయన అభినందనలు తెలిపారు. ఎమ్మిగనూరు అభివృద్ధిని తన తండ్రి బీవీ మోహన్ రెడ్డి చేసిన దానికంటే మరింత అభివృద్ధి చేసి తీరుతానని స్పష్టం చేశారు. వాటిలో చేరిన వారు పార్టీ బలోపతానికి కృషిచేసి ప్రతి ఒక్కరు కలిసి మెలిసి పోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారికి వారు భారీ గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# పేదల కు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరం : ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు ఏప్రిల్ 16 బుధవారం**

పేదలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రు లలో చికిత్స పొందిన 15 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.28లక్షల 73 వేల739 విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలలలో 32 మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా 50లక్షల చెక్కులు అందించినట్లు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.లబ్ధిదారుల పేర్లు

1). శ్రీ కమర్తి విజయకుమార్ - %=ం%.238552 - ఎన్.టి.ఆర్. కాలనీ, ఎమ్మిగనూరు
2). శ్రీ బోయ బంగారు రాజు - %=ం%.35251 - ఎం.ఎస్. నగర్, ఎమ్మిగనూరు
3). శ్రీమతి తక్కశిల లలితమ్మ - %=ం.80000 - ఎదీూ% కాలనీ, ఎమ్మిగనూరు
4). శ్రీమతి మాల శకుంతలమ్మ %జ/ూ% మాల బాలముని - %=ం%.41609 - బి అగ్రహారం, గోనెగండ్ల5). శ్రీ దివంగత షేక్ శాక్షావళి - %=ం%.136369 - సున్నంబట్టి వీధి, ఎమ్మిగనూరు
6). శ్రీ బోయ సురేష్ - %=ం%.124100 - మునేప్ప నగర్, ఎమ్మిగనూరు
7). శ్రీమతి రంగమ్మ - %=ం%.181806 - నాగిరి వీధి, గోనెగండ్ల
8). శ్రీ బోయ లింగన్న - %=ం%.51398 - కడివెళ్ల గ్రామం, ఎమ్మిగనూరు
10). శ్రీ జగతాప్ సుధాకర్ - %=ం%.202492 - బనవాసి గ్రామం, ఎమ్మిగనూరు
11). శ్రీ పి.వీర రాఘవులు - %=ం%.180150 - ఇబ్రహీంపురం కొట్టాల గ్రామం, నందవరం
12). శ్రీ కటికే మైబూబ్ - %=ం%.123892 - కబరస్థాన్ వీధి, ఎమ్మిగనూరు
13). శ్రీ బండి ఇక్బాల్ - %=ం%.186352 - కౌడల్‌పేట్ స్ట్రీట్, ఆదోని
14). శ్రీ పల్ల రాజు - %=ం%.854542 - ఏడ్గా నగర్, ఎమ్మిగనూరు
15). శ్రీ మోనే హరి కృష్ణ - %=ం%.350000 - ముఘటి పేట, ఎమ్మిగనూరు



# డ్రైనేజీ కాలువ పనులు త్వరగా పూర్తి చేయండి.

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 16.**



కొర్లగుంట బైపాస్ రోడ్డులో ప్రజలు, వాహన చోదకులకు ఇబ్బందికరంగా ఉన్న డ్రైనేజీ కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం 33 వ వార్డులోని స్కావెంజర్స్ కాలనీ, కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువల నిర్మాణం, రోడ్ల గుంతల పూడిక పనులను కార్పొరేటర్ దూది కుమారి, హెల్త్, ఇంజినీరింగ్, అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొర్లగుంట వద్ద డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఆప్కాన్స్ సంస్థ ప్రతినిధులతో కలసి పనులు వేగంగా పూర్తి చేయించాలని అన్నారు. స్కావెంజర్స్ కాలనిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అన్నారు. నగరంలో చెత్తకుప్పలు లేకుండా నిత్యం శుభ్రం చేయాలని అన్నారు. దోమలు పెరగకుండా ప్రతిరోజూ పాగింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. రాజు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

# నిబంధనలను ఉల్లంఘించే మిల్లర్లను ఉపేక్షించం

**ధాన్యం సకాలంలో మద్దతు ధరలకు కొనాల్సిందే**

**ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు**

**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**



విజయవాడ: రైతుకు కష్టం.. నష్టం కలిగితే సహించేది లేదని.. నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.
వివిధ మార్కెట్‌యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించి ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిందన్నారు. చిన్నచిన్న లోటుపాట్లు- ఉన్నా సరిదిద్దుకొని ముందడుగు వేయడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళు జరుగుతున్నాయని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా నిలిచిందని, గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ. 400 కోట్ల బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. రైతులు ఇబ్బందిపడేలా మిల్లర్లు వ్యవహరించొద్దన్నారు. ఎన్‌టీ-ఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు అయినా రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని, రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్‌ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్య మైనందున ఈ-పంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని.. ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.
రబీ కొనుగోళ్లు ప్రారంభమైనా అకాల వర్షాల వల్ల రైతులు కొంత ఇబ్బందికర పరిస్థితుల్లో తడిస్తే ధాన్యం పాడవుతుందనే ఉద్దేశంతో త్వరత్వరగా
మిల్లులకు పంపించాలనుకోవడం.. దాన్ని ఆసరాగా చేసుకొని
కొందరు మిల్లర్లు రైతులను ఇబ్బందిపెడుతున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈ నేపథ్యంలోనే మంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, బుడమేరు వల్ల నష్టం వాటిల్లినా ఈసారి చాలా ఎక్కువ దిగుబడి వచ్చిందని, ప్రకృతి సహకరించిందని పేర్కొన్నారు. ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని శాసనసభ్యులు స్పష్టం చేశారు.

# లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

**మాజీ ఎంపి విజయసాయికి సిట్ నోటీసులు**



**అమరావతి:** వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు- చేసుకుంది. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 18వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. విజయవాడ సీపీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించారు.
గతంలో లిక్కర్ స్కామ్ కేసుపై సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సాక్షిగా వాంగ్మూలం ఇచ్చేందుకు రావాలంటూ సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బంధువు, వైసీపీ ప్రభుత్వ ఐటీ- సలహాదారు రాజ్ కసిరెడ్డి కోసం పోలీసులు, సిట్ అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. విచారణకు హాజకావాలని హైకోర్టు చెప్పినా.. ఆదేశాలను లెక్కచేయకుండా కసిరెడ్డి తప్పించుకుని తిరుగుతున్నాడు. ఈ మేరకు హైదరాబాద్‌లో సోమవారం నాడు ఏకకాలంలో 15 చోట్ల సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. రాయదుర్గం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న కసిరెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు చేశారు. అలాగే అతని బంధువులు, స్నేహితులు, ఆత్మీయుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. ఏక్తా హైట్స్, కసిరెడ్డి భార్య డైరెక్టర్‌గా ఉన్న అరేటి ఆస్పత్రి, అలాగే అతని అత్త ఇంట్లోనూ దాడులు నిర్వహించారు. మద్యం కుంభకోణంలో ప్రతి నెలా రూ. 60
కోట్ల చొప్పున ఐదేళ్లపాటు- దాదాపు రూ. 3 వేల కోట్లు- వసూలు చేయడంలో కసిరెడ్డి ప్రధాన ప్రాతధారిగా ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. ఈ మేరకు విచారణ హాజరుకావాలని కోరగా.. ఇటీ-వల హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ చుక్కెదురు కావడంతో తప్పించుకుని తిరుగుతున్నాడు. మరోవైపు అతను దేశం విడిచి పారిపోకుండా అధికారులు లుక్ అవుట్ నోటీ-సులు సైతం జారీ చేశారు.



# జిల్లాలో పీ-4 సర్వే ఆధారంగా గుర్తింపు

**గుర్తించిన కుటుంబాలకు ఆర్థిక, సామాజిక ప్రణాళిక జిల్ఆ కలెక్టర్ లక్ష్మీశ వెల్లడి**

**విజయవాడ:** జిల్లాలో పీ-4 సర్వే ఆధారంగా గుర్తించిన ప్రతి బంగారు కుటుంబానికీ ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు కృషిచేయడం జరుగుతోందని, ఇందులో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాల నుంచి సమాచారాన్ని సేకరించడంలో జిల్లాస్థాయి అధికారులు.. క్షేత్రస్థాయి అధికారులతో పటిష్ట సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. ?బంగారు కుటు-ంబాలు-మార్గదర్శుల అనుసంధానం, బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో డీఎల్‌డీవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా పీ-4 విధానం అమల్లో భాగంగా గుర్తించిన బంగారు కుటుంబాల సమగ్రాభివృద్ధికి మార్గదర్శులతో అనుసంధానం చేయాల్సిన అవసరముందని, ప్రతి బంగారు కుటుంబ స్థితిగతులు, అందుబాటులో ఉన్న వనరులు, ప్రస్తుతం ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయం,
మార్గదర్శుల నుంచి అవసరమయ్యే వనరుల మద్దతు తదితరాలతో ప్రతి బంగారు కుటుంబానికీ స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించి, అమలుచేయాల్సిన అవసరముందన్నారు. ఈ నేపథ్యంలో తొలిదశలో గుర్తించిన సచివాలయాల పరిధిలోని 2,260 బంగారు కుటుంబాల్లో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రతి బంగారు కుటుంబాన్ని సందర్శించి, 18 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని తీసుకోవాలని, వీటి ఆధారంగా అధికారులు నివేదికలు రూపొందించి, సమర్పించాలన్నారు. డీఎల్‌డీవోలు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు దీనిపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. తర్వాతి దశలో తలసరి ఆదాయం (పీసీఐ), జిల్లా స్థూల రాష్ట్రీయోత్పత్తి (జీడీడీపీ), ప్రతి రంగంలోనూ స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో వృద్ధికి ప్రణాళికాయుత చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, విజయవాడ డీఎల్‌డీవో నిర్మల, తిరువూరు డీఎల్‌డీవో శ్యామల తదితరులు హాజరయ్యారు.

# నిర్దోషి అయితే కాకాణి ఎందుకు పారిపోయినట్లు?

**మోహిల్ ఛోక్సీని మించిన మోసగాడు కాకాణి**

**మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్**



నెల్లూరు: మాజీ మంత్రి కాకణి గోవర్ధన్ రెడ్డి మోసాలకు వ్యతిరేకంగా పోరాడిన తనపై అక్రమ కేసులు పెట్టించారని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. తాను నిర్దోషినని చెప్పుకునే కాకణి నెల్లూరు నుంచి ఎందుకు పారిపోయారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. కరోనా ఆనందయ్య మందు కేసులో మంగళవారం నెల్లూరు రైల్వే కోర్టుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. నర్మదా రెడ్డి ఆనందయ్య మందును ఆన్‌లైన్లో అమ్మకాలు పెట్టారని చెప్పారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాకణి లాంటి పనికిమాలిన వ్యక్తులను మంత్రులుగా, జిల్లా అధ్యక్షుడిగా జగన్ చేశారని మండిపడ్డారు. వైఎస్ భారతి గురించి మాట్లాడిన టీడీపీ నాయకులను పార్టీ నుంచి తీసేసిన నేత చంద్రబాబు అని చెప్పారు. వల్లభనేని వంశీ, కాకణి లాంటి నేతలు ఇళ్లల్లో ఆడవాళ్లను తిడితే జగన్ అసెంబ్లీలో నవ్వుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెహుల్ చౌక్సీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మోసగాడు, బాంబు బ్లాస్టింగ్ కేసులో ఉన్నా వారిని సైతం పోలీసులు పట్టుకున్నారని.. కానీ కాకణి మాత్రం పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నారంటే అంతకుమించిన ఘనుడు కాకణి అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాకణి తన మీద 17 కేసులు పెట్టించారని అన్నారు. తాను కాకణిపై చేస్తున్న విమర్శలకు తనను, తన తల్లిదండ్రులను సైతం అసభ్యంగా తిట్టారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను కాకాని తిట్టించిన వైసిపీ మాజీ ఎమ్మెల్యే భాషా, ఎమ్మెల్సీలను ఇలానే తిట్టిస్తాను బరిస్తారా అని ప్రశ్నించారు. పట్టపగలు అనుమతులు లేకుండా క్వాడ్జిని కాకణి దోచుకున్నారని ఆరోపించారు. రౌడీలు, హిజ్రాలను పంపి తనను బద్నామ్ చేయాలని చూశారని అన్నారు. అలాంటి వ్యక్తిని జిల్లా అధ్యక్షుడిగా పెట్టిన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచించాలని అన్నారు. తప్పుచేసిన కాకణి పోలీసులకు దొరకకుండా పారిపోయి తిరుగుతున్నారని ఆరోపించారు. మీడియా ముందు మాట్లాడే వైసీపీ నేతలు.. కాకణి తప్పు చేయకపోతే పోలీసులకు అప్పగించాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాల్ విసిరారు.
కాకణి చేసిన
పాపాలకు తానే అనుభవిస్తున్నాడని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. తన మీద కాకణి తప్పుడు కేసులు పెడితే పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు సహకరించానని తెలిపారు. కాకాణి, వంశీ వంటి నేతలను జగన్ అదుపు చేయలేదని.. అందుకే వైసీపీ 11 సీట్లకు మాత్రమే పరిమితమైందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. 61వేల టన్నుల క్వార్ట్జ్ అక్రమంగా తవ్వేశారని 2003లోనే మైనింగ్ అధికారులు ఫిర్యాదు చేశారని.. అప్పట్లో పోలీసులు పట్టించుకోలేదన్నారు. నేదురుమల్లి, ఆనం బ్రదర్స్‌తో తాను ధీటు-గా పోరాడానని గుర్తుచేశారు. ఎన్నడూ లేని విధంగా కాకాణి తనపై 17 అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు. తాను ధీటు-గా ఎదుర్కొన్నానని..కాకాణిలా పారిపోలేదని.. పోలీసులకు సహకరించానని తెలిపారు. వైసీపీ నేతలు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పోలవరంలో నేడు కేంద్రబృందం పర్యటన

**డయాఫ్రమ్ వాల్ నాణ్యతను పరిశీలించనున్న నిపుణులు**

**ఏలూరు:** నేటినుంచి పోలవరంలో కేంద్ర నిపుణుల బృందం పర్యటించనుంది. గ్యాప్-1, గ్యాప్-2 ప్రాంతాల్లో నిర్మిస్తున్న డయాఫ్రమ్ వాల్ పనుల నాణ్యత ఈ బృందం పరిశీలించనుంది. అల్లూరి జిల్లా దండంగి గ్రామం వద్ద స్పిల్‌వే సమీపంలో ఉంచిన మట్టి నిల్వల నుంచి శాంపిల్స్ సైతం సేకరించనున్నారు. ఈ బృందంలో కేంద్ర మెటీరియల్ అండ్ సాయిల్ రిసెర్చ్ సెంటర్ నిపుణులు బి.సిద్ధార్థ్ హెడావో, సైంటిస్టు, ఏఆర్వో విపుల్ కుమార్ గుప్తాలు ఉన్నారు. త్వరలోనే మరోసారి ప్రాజెక్టు ప్రాంతంలో విదేశీ నిపుణుల బృందం కూడ పర్యటనకు రానుంది. అయితే, పోలవరం పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటికే కొత్తగా నిర్మిస్తున్న డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను కాంట్రాక్టు సంస్థలు వేగవంతం చేశాయి. గ్యాప్-1, గ్యాప్-2 ప్రాంతాల్లో నిర్మిస్తున్న డయాఫ్రమ్ వాల్ నిర్మాణంలో తీసుకుంటు-న్న జాగ్రత్తలను కేంద్ర నిపుణుల బృందానికి వివరించనున్నారు. తన హయంలోనే ఈ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ప్రాజెక్టు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.



# చిత్తూరులో పరువు హత్య

**మతాంతర వివాహం చేసుకున్న యువతి మృతి**

**కూతురును కుటుంబమే కడతేర్చిందన్న అనుమానం**

**ఆ దిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

చిత్తూరు: చిత్తూరు నగరంలో దారుణం జరిగింది. మతాంతర వివాహం చేసుకున్న ఓ యువతి పుట్టింట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో పరువు హత్యగా పోలీసులు భావిస్తున్నారు. తన భార్యను పుట్టింటి వారికి అప్పగించి.. తిరిగి వచ్చిన మరుసటి రోజే చనిపోయిందని, ఇది పరువు హత్యగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ దిశగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చిత్తూరు పట్టణానికి చెందిన యాస్మిన్ భాను అనే యువతి.. చిత్తూరు జిల్లాలోని పూతలపట్టుకు చెందిన సాయితేజను ప్రేమించింది. ఈ విషయం తెలుసుకున్న ఇరు కుటుంబాలు వారి వివాహానికి ఒప్పుకోలేదు. దీంతో గత ఫిబ్రవరిలో ఇద్దరూ ఇంట్లో నుంచి వెళ్ళిపోయి నెల్లూరులో ప్రేమ వివాహం చేసుకొని అక్కడే నివాసం ఉంటున్నారు. కాగా ఇటీవల యువతి తండ్రికి సీరియస్‌గా ఉందని కుటుంబ సభ్యులు ఆమెకు ఫోన్ చేయడంతో యాస్మిన్ కన్నవారింటికి వచ్చింది. అయితే మారుసటి రోజు యాస్మిన్ అనుమానాస్పదరీతిలో మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టగా.. ప్రేమ వివాహం చేసుకొని పరువు తీసావని తండ్రి తిట్టడంతో, మనస్తాపం చెంది రాత్రి తన గదిలో ఉరి వేసుకుందని ఆమె తల్లి పోలీసులకు తెలిపింది. దీంతో పోలీసులు ఆ గదిలో పరిశీలించారు. ఉరి వేసుకున్న ఆనవాళ్ళు ఏమీ లేకపోవడంతో అనుమానించి యాస్మిన్ తల్లిని, సోదరిని అదుపులోకి తీసుకున్నారు. తండ్రితో పాటు పలువురు బంధువులు
పరారీలో ఉన్నారు. వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. ఈ కేసును పరువు హత్య కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. అయితే విషయం తెలుసుకున్న భర్త.. తన భార్యను కన్నవారే చంపేసి, మార్చురీలో శవాన్ని చూపించారంటూ తీవ్రంగా విలపించాడు. ఈ ఘటన ఆదివారం జరిగింది.
పోలీసుల కథనం ప్రకారం.. చిత్తూరు స్థానిక బాలాజీ నగర్‌కు చెందిన యాస్మిన్‌బాను (26) ఎంబీఏ పూర్తి చేసిందని, బీటె-క్ చదివిన సాయితేజ్‌తో కాలేజీ రోజుల్లోనే ఏర్పడిన పరిచయం ప్రేమకు దారితీసిందని, ఈ క్రమంలో వారిద్దరూ వివాహానికి సిద్ధమయ్యారన్నారు. అయితే సాయితేజ ఎస్సీ వర్గానికి చెందిన వాడు కావడంతో ముస్లిం అయిన యాస్మిన్ తల్లిదండ్రులు షౌకత్ అలీ, ముంతాజ్ అంగీకరించలేదన్నారు. దీంతో వారు ఈ ఏడాది ఫిబ్రవరి 9న నెల్లూరులో వివాహం చేసుకున్నారు. అయితే తమ తల్లిదండ్రుల నుంచి ప్రాణహాని ఉందని, తమకు రక్షణ కల్పించాలని అదే నెల 13న తిరుపతి డీఎస్పీని కలిసి కోరారన్నారు. దీంతో పోలీసులు ఇరు కుటుంబాలను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించినట్లు చెప్పారు. కొద్ది రోజుల తర్వాత యాస్మిన్ కుటుంబ సభ్యులు ఫోన్‌లో కుమార్తెతో మాట్లాడటం మొదలుపెట్టారు. తండ్రి షౌకత్ అలీకి ఆరోగ్యం బాగాలేదని, ఒకసారి వచ్చి చూసి వెళ్లాలని యాస్మిన్‌ను పదేపదే కోరడంతో ఆదివారం ఉదయం సాయితేజ తన భార్యను తీసుకువచ్చి యాస్మిన్ కన్నవారింట్లో దించి వెళ్లిపోయాడు. ఆ తర్వాత కాసేపటికే సాయితేజ తన భార్యకు ఫోన్ చేస్తే కలవలేదు. దీంతో అనుమానం వచ్చి నేరుగా వారింటికి వెళ్లగా.. యాస్మిన్ ఇంట్లో లేదని, ఆత్మహత్య చేసుకోవడంతో ప్రభుత్వాసుపత్రి మార్చురీలో ఉందని సమాధానం చెప్పడంతో.. ఆసుపత్రికి వెళ్లి భార్య మృత దేహాన్ని చూసి బోరున విలపించాడు.



# టిటిడి గోశాలలపై అసత్య ఆరోపణలు

**మాజీ ఛైర్మన్ భూమనపై చర్యలు**

**ఎస్పీకి ఫిర్యాదు చేసిన బోర్డు సభ్యుడు భాను**

తిరుపతి: వైసీపీ నేత, టిటిడి బోర్డు మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు అధికారులు చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఎస్వీ గోశాలలో గోవులు మృతి చెందాయని అసత్య ప్రచారాలపై భూమనపై ధర్మకర్తల మండలి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు ఫిర్యాదు చేశారు. ఎస్వీ గోశాలలో 100 గోవులు మరణించాయని, పవిత్రమైన గోశాలను గోవధ శాలగా మార్చారంటూ కరుణాకర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేశారని భాను ప్రకాష్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి నిరాధార ఆరోపణలు చేసిన భూమన కరుణాకర్ రెడ్డిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పోలిసులను లిఖితపూర్వకంగా కోరారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా భూమన కరుణాకర్ రెడ్డి వ్యవహరించారని భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఎస్వీ గోశాలపై అసత్య, అబద్ధపు ప్రచారాన్ని చేశారు.. కరుణాకర్ రెడ్డి దృష్టికి లోపం ఉంది ఏమో.. ఇష్టం వచ్చినట్లుగా అసత్య ప్రచారం చేస్తున్నారు.. నోరు ఉంది కదాని ఇష్టం వచ్చినట్లు- మాట్లాడారు.. నిరాధార ఆరోపణలు చేసిన భూమనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయామని కోరాం.. కరుణాకర్ రెడ్డి ఛైర్మన్ గా ఉన్నప్పుడు పెద్ద సంఖ్యలో గోవులు చనిపోయాయి.. గతంలో మేము వైసీపీ హాయంలో జరిగిన అక్రమాలపై ఆధారాలతో బయట పెట్టామని తేల్చి చెప్పారు. వైసీపీ హాయంలో పురుగులు పట్టిన ఆహారాన్ని గోవులకు పెట్టారని భాను ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. అలాగే టిటిడిలో జరుగుతున్న అక్రమాలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోంది అని భాను ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు వైసీపీ చేసినా అక్రమాల అన్నిటి పైనా చర్యలు తీసుకుంటుందన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి ఒక్కడే కాదు.. అందరి అవినీతిని బయటకు తీస్తానని చెప్పుకొచ్చారు. తాను స్థానికుడిని కావడంతో టిటిడి కన్నా తనవద్దే ఎక్కువ సమాచారం ఉంటుంది.. భవిష్యత్తులో టీటీడీపై ఎలాంటి ఆధారాలు లేకుండా అసత్య ప్రచారాలు చేసినా, మాట్లాడినా ఏ స్థాయి వ్యక్తి పైనా అయినా సరే కఠినమైన చర్యలు తీసుకుంటాం.. ఆ దిశగా బోర్డులో నిర్ణయం తీసుకుంటామని భాను ప్రకాష్ రెడ్డి వెల్లడించారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

## దళారులను నమ్మి మోసపోవద్దు



**నిజామాబాద్:** రైతులు దళారులను నమ్మి మోస పోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం విక్రయించి పూర్తి మద్దతు ధర పొందాలని మార్కెటింగ్ అధికారులు సూచించారు. తూకాల్లో మోసం జరుగకుండా డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేశాం. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యం విక్రయించాలన్నారు. ప్రభుత్వం వరి పంటకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకుంటోంది. ధాన్యం డబ్బును బ్యాంకు ఖాతాలో వేయడంతో పాటు తూకాల్లో ఎలాంటి మోసాలు జరుగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీనిని అన్నదాతలు అర్థం చేసుకుని ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి. ప్రతీ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటను తరలించేందుకు అయ్యే ఖర్చును తగ్గిచ్చేందుకు కృషి చేస్తోంది. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. డిజిటల్ తూకం మిషన్, మద్దతు ధరతో పాటు సకాలంలో రైతులకు డబ్బులు అందిస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేసేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ధాన్యం కొనుగోలు అమ్మకునేందుకు దళారులను ఆశ్రయించడంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. దీనిని గమనించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు వరి ధాన్యాన్ని పెద్ద ఎత్తున ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు చేరుస్తున్నారు. రైతుల వద్ద నుంచి పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు పాస్ బుక్, ఆధార్ నంబర్లను సేకరించి తేమ 17 శాతం వరకు ఉంటేనే మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నారు. రైతుల అకౌంట్లలో నాలుగైదు రోజుల్లో నగదు చేరేలా చర్యలు చేపడుతున్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు చెక్



కరీంనగర్: ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై దొంగతనం కేసులు నమోదు చేస్తామని మైనింగ్ అధికారులు స్పష్టం చేశారు. పట్టుబడిన వాహనాల డ్రైవర్లు, యజమానులపై కూడా కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇసుకను అక్రమంగా నిల్వ చేయొద్దనీ, అలా చేస్తే సంబంధిత భూ యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఇసుక రవాణా జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి, ఇసుక నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గతంలో ఇసుక నిల్వలపై గడ్డి కప్పి ఉంచేవారని, ప్రస్తుతం ఎవరికీ అనుమానం రాకుండా ఇసుకపై ఎర్రమట్టి నింపుతున్నారని చెప్పారు. స్పెషల్ బ్రాంచ్, టాస్క్‌ఫోర్స్, క్యూఆర్‌టీ విభాగాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఇసుక అక్రమ రవాణాపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు

# అటకెక్కిన మొక్కల పెంపకం



**ఎక్కడా కానరాని నర్సరీల హడావిడి**

**సామాజిక అడవుల బాధ్యతను విస్మరించిన మంత్రి**

నిజామాబాద్: తెలంగాణలో చేపట్టిన హరితహారం మంచి ఫలితాలు ఇచ్చింది. అయితే అందులో మంచిచెడులను విశ్లేషించి ముందుకు సాగాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా ఎక్కడా ఆ కార్యక్రమానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. మొక్కలను నాటాలని సోషల్ ఫారెస్ట్, ఈజీఎస్ శాఖల అధికారులు దృఢనిశ్చయంతో గతంలో పనిచేశారు. కోతులు వాపస్ పోవాలన్న కెసిఆర్ నినాదాం కూడా బాఆనే పనిచేసింది. కానీ ఇప్పుడు అలా జరగడం లేదు. మానవజాతి మనుడగకు చెట్లు సజీవసాక్ష్యం.
వృక్షాలు అంతరించడం వల్లనే సరైన వర్షాలు కురువడం లేదని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. వరుణ దేవుడు కరుణించడంతో చాలాచోట్ల నాటిన మొక్కలు జీవం పోసుకున్నాయి. అయితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇది నిరంతరాయంగా కొనసాగాలి. దీనికి పెద్దపీట వేయాలి. హరితహారాన్ని ఒక మహోత్తర ఉద్యమంగా ముందుకు తీసుకెళ్ళాలని కెసిఆర్ సన్నాహాలు చేసారు. మొక్కలు నాటించి ఈజీఎస్ కూలీల ద్వారా నాటిన మొక్కల చుట్టూ రక్షణ కంచెలు సైతం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసారు. గత హరితహారంలో పాఠశాల,
ప్రభుత్వ దవాఖాన, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల ఆవరణలో నాటిన మొక్కలకు ప్రతిరోజు నీరుపట్టేలా ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చుతో వివిధ శాఖల ఆధ్వర్యంలో పండ్లు, పూలు, అటవీ, మిశ్రమ జాతి మొక్కలతో ఇతర మొక్కల పెంపకాన్ని చేపట్టింది. వన విభాగం కింద ఒకటి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నర్సరీలను నెలకొల్పి మొక్కల పెంపకం చేపట్టారు. ఈ నర్సరీల్లో పండ్ల విభాగంలో జామ, ఉసిరి, నిమ్మ, బొప్పాయి, కర్జూరా, ఫ్లవరింగ్, సాధారణ మొక్కలు కానుగ, చింత, నీలగిరి, కుంకుడు, వెదురు, వంటి మొక్కలు పెంచారు. నర్సరీలో ఉన్న మొక్కలకు నీరుపట్టి బతికించేందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకుంటూ, ఆయా నర్సరీ బాధ్యులకు ఎప్పటి కప్పుడు సూచనలు ఇస్తూ, వాటిని సందర్శిస్తూ, మొక్కల ఎదుగుదల తీరును పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభం కాగానే జూలైలో కార్యక్రమం ప్రారంభం అయ్యేది. కానీ అటవీశాఖ మంత్రిగా కొండా సురేఖ అడవుల రక్షణ పెంపకంపై ఎక్కడా శ్రద్ధ పెట్టడం లేదు. నిరంతరాయంగా మొక్కలు పెంచే విధంగా కార్యాచారణ చేయడం లేదు.

# రైతులకు గుదిబండగా అప్పులు

## తీర్చలేక నానాయాతన పడుతున్న అన్నదాత

జగిత్యాల: వ్యవసాయం కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ప్రధానంగా పంటపెట్టుబడుల కోసం నేటికీ వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుని అవస్థలు పడుతున్నారు. తీసుకున్న అప్పులకు వడ్డీలు తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. దీంతో సమస్య తాత్కాలిక ఉపశమనం కలిగిస్తోంది తప్ప సమస్యను శాశ్వతంగా దూరం చేయడం లేదు. ఇదే సమయంలో అప్పుల ఊబినుంచి బయటపడడానికి ఆత్మహత్యలను వీరు ఆశ్రయిస్తున్నారు. దీంతో ఆయా రైతుల కుటుంబాలు మరింతగా ఊబిలో చిక్కుకుని పోతున్నాయి. తెలంగాణలో పరిస్థితిని మార్చేలా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నారు. రైతులకు పెట్టుబడతో పాటు రాయితీ విత్తనాలు,ఎరువులు అందుతున్నాయి. అలాగే బీమా సౌకర్యం రాబోతున్నది. ఇకపోతే 24 గంటల ఉచిత కరెంట్ అందుతోంది. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి. అంతేగాకుండా బలవంతంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. ఇవన్నీ జాతీయస్థాయిలో జరగాలి. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలుకూడా తెలంగాణ తరహాలో చొరవ తీసుకోవాలి. అప్పుడే మార్పు కనిపిస్తుంది. రైతులకు భరోఎసా దక్కి వ్యవసాయం ముందుకు సాగుతుంది.
తెలంగాణలో రైతుబంధు సాయం అందడంతో ఇప్పుడు వీరిలో కొంత భరోసా పెరగింది. రైతు ఏ కారణంతో చనిపోయినా ఆ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడకుండా బీమా పరిహారంలో రూ.5 లక్షలు అందజేస్తారు. గ్రామాల్లోని రైతు సమన్వయ సమితుల సభ్యులు అధికారులకు సహకారం అందిస్తున్నారు. గ్రామాల్లోని రైతులు అధికారులకు పట్టాదారు పాసుపుస్తకాల్లోని వివరాలు, ఆధార్‌కార్డు, నామినీ, ఇతర విషయాలను చెబుతున్నారు.

# ఉపాధి కూలీలకు రక్షణ

## పని క్షేత్రాల్లో మంచినీటి సౌకర్యం



వరంగల్: జిల్లాలో వేసవిలో తగు జాగ్రత్తలతో ఉపాధిహామీ పనులను చేపడుతున్నారు. పనిప్రదేశాల్లో రక్షణచర్యలు చేస్తున్నారు. పూర్తి రక్షణ చర్యలతో పనులకు హాజరయ్యేలా డీఆర్‌డీవో అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. మరోవైపు ఎండల ప్రభావం అధికంగా ఉండడంతో కూలీలు పనిచేసే ప్రాంతాల్లో వసతులు కల్పిస్తున్నారు. నీడతో పాటు మంచినీటి సదుపాయం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గుర్తించిన పనులను చేపడుతూ స్థానికులకు ఉపాధి కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా యాసంగి పంటలు ముగియడంతో నెల రోజులుగా గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఉపాధిహామీ పథకంలో భాగంగా నీటిగుంటలు, ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకం, కందకాలు, చెక్‌డ్యాం కాలువల్లో పూడికతీత పనులు ఊటకుంటలు, టేకు నర్సరీలు, కిచెన్ షెడ్‌లు, గడ్డి పెంపకం, పశువుల నీటి తొట్టెలు, పండ్లతోటల పెంపకం, డంపిగ్‌యార్డులు, మరుగుదొడ్ల నిర్మాణం, నీటి నిల్వలకు సంబంధించిన పనులు, ప్రభుత్వ పాఠశాలలో వంటశాలల నిర్మాణాలను చేపడుతారు. కూలీల సంఖ్యను మరింత పెంచేందుకు ఎంపీడీవోలు, ఉపాధిహామీ ఏపీవోలు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పనుల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. జూన్ ముగిసే నాటికి కూలీలకు పని కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందుకోసం అధికారులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ
బృందాలు గ్రామాల్లో పర్యటిస్తూ పనులను పర్యవేక్షిస్తాయి. జూన్‌నాటికి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అధికారులు అంటున్నారు. పేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతోంది. వేసవిలో గ్రామాల్లోని పేదలు వ్యవసాయ కూలీలు పనులు లేకపోవడంతో ఎక్కువ మంది ఉపాధిహామీ పనులపై ఆధారపడుతున్నారు.

# నోవాటెల్ హోటల్ లిఫ్ట్‌లో టెక్నికల్ సమస్య

**ఓవర్‌లోడ్‌తో కిందకు దిగిపోయిన లిఫ్ట్**

**లిఫ్ట్‌లో సిఎం తదితరులతో ఓవర్‌లోడ్**

**ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న సిబ్బంది**

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నోవాటెల్ హోటల్‌లో రేవంత్ రెడ్డి ఎక్కిన లిఫ్ట్ ఓవర్‌లోడ్ కారణంగా సాంకేతకి సమస్య ఏర్పడింది. ఓవర్ వెయిట్‌తో ఉండాల్సిన ఎత్తు కంటే లిఫ్ట్ లోపలికి దిగిపోయింది. సీఎం ఎక్కిన లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో 13 మంది ఎక్కడంతో లిఫ్ట్ మొరాయించింది. ఓవర్ వెయిట్ కారణంగా ఉండాల్సిన ఎత్తు కంటే లోపలికి దిగిపోయింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, సెక్యూరిటీ- సిబ్బంది లిఫ్ట్‌ను ఓపెన్ చేసి వేరే లిఫ్ట్‌లో సీఎంను కిందకు పంపించారు.
దీంతో సీఎం రేవంత్ రెడ్డి సహా అధికారులు, సిబ్బంది ఆందోళన చెందారు. ఏం జరుగుతుందో అర్థంకాక కాసేపు అయోమయానికి గురయ్యారు. అనంతరం పెద్ద ప్రమాదం ఏమీ లేదని తెలుసుకుని లిఫ్ట్ నుంచి బయటకు వచ్చేశారు. అనంతరం మరో లిఫ్ట్‌లో ముఖ్యమంత్రిని అధికారులు తరలించారు. సీఎల్పీ సమావేశం సందర్భం హోటల్ వద్దకు సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్‌లు, కొంతమంది ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి ఆహ్వానం పలికి హోటల్ లోపలికి తీసుకెళ్లారు. అయితే పైఅంతస్తుకు వెళ్లే క్రమంలో 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో రేవంత్ రెడ్డితోపాటు 13 మంది ఎక్కారు. దీంతో లిఫ్ట్ ఉండాల్సిన స్థానం కంటే కిందికి కుంగిపోయింది. వెంటనే అలారం మోగడంతో అధికారులు, హోటల్ సిబ్బంది అప్రమత్తం అయ్యారు. హుటాహుటిన లిఫ్ట్ వద్దకు పరుగులు పెట్టారు. అనంతరం సీఎం సహా అందరినీ లిఫ్ట్ నుంచి బయటకు తీసుకువచ్చారు. అనంతరం మరో లిఫ్ట్‌లో సమావేశం జరుగుతున్న సెకండ్ ఫ్లోర్‌కు తీసుకెళ్లారు. రేవంత్ రెడ్డి ప్రమాదం నుంచి తప్పించుకోవడంతో ఎమ్మెల్యేలు, అధికారులు, హోటల్ సిబ్బంది అంతా ఊపిరి పీల్చుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి త్రుటిలో ప్రమాదం తప్పింది.

# ఎసిబి వలలో అర్బన్ బయోగైవర్సిటీ అధికారి

హైదరాబాద్:ఎసిబికి మరో తిమింగలంచిక్కింది. లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. శేరిలింగంపల్లి జోనల్ మున్సిపల్ కార్యాలయంలో అర్బన్ బయోడైవర్సిటీ- డిప్యూటీ- డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ ఏసీబీ వలకు చిక్కారు. రూ.70 వేలు లంచం తీసుకుంటూ పట్టు-బడ్డారు. శ్రీనివాస్.. చార్మినార్ జోన్ ఇన్‌ఛార్జిగా అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో చాంద్రాయణగుట్ట సర్కిల్‌లో అర్బన్ బయో డైవర్సిటీ- వింగ్‌లో రూ. 45 లక్షల మొక్కల కాంట్రాక్ట్‌కు సంబంధించిన బిల్లులను క్లియర్ చేయడానికి కాంట్రాక్టర్ దగ్గర నుంచి శ్రీనివాస్ రూ.2,20,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా రూ.70,000 లంచం తీసుకుంటు-ండగా ఆయన్ని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టు-కున్నారు.

# అధికారం లేకపోవడంతో బిఆర్ఎస్ కుయుక్తులు

**ప్రభుత్వాన్ని కూల్చే దమ్ముందా చూపండి**

**మాజీమంత్రి, సలహాదారు షబ్బీర్ వ్యాఖ్యలు**



**కామారెడ్డి:**రేవంత్ రెడ్డి సర్కార్‌ను కూల్చి వేస్తామంటూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీమంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మండిపడ్డారు. అధికారం లేకపోయే సరికి బిఆర్ఎస్ నేతలు తట్టుకోలేక పోతున్నారని అన్నారు. కొత్త వ్ఆయఖ్యలపై మంగళవారం ఉదయం స్పందిస్తూ.. అధికార దాహంతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని విమర్శించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి అంటే కేసీఆర్ బినామీ అని ఆరోపించారు. కేసీఆర్ మాటలనే కొత్త ప్రభాకర్‌రెడ్డి చెప్పారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌తో భూములను అక్రమంగా దోచుకుని.. వారి అనుయాయులకు కట్టబెట్టారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. అక్రమంగా దోచుకున్న భూములను తమ ప్రభుత్వం.. వెనక్కి తీసుకుంటుందని బీఆర్ఎస్ నేతలు భయపడుతున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో అక్రమ సంపాదనతో లాభపడ్డ నేతలే తమ ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనాలని వారు చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతల తాటాకు చప్పుళ్లకు తాము భయపడమని వారికి వార్నింగ్ ఇచ్చారు. తప్పు చేసిన వారికి సంకెళ్లు వేసి తీరుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఎంతమందిని కొంటారో కొనాలంటూ వారికి సవాల్ విసిరారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూల్చి ఆ కుర్చీలో కూర్చోవాలని.. తండ్రీ, కొడుకులు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఎవరూ కూల్చలేరంటూ షబ్బీర్ స్పష్టం చేశారు. దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన బిల్డర్లు, పారిశ్రామి కవేత్తలు ప్రభుత్వాన్ని పడగొట్టాలంటున్నారని చెప్పుకొచ్చారు. అవసరమైతే ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని, ఆ ఖర్చును తాము భరిస్తామంటున్నారని హాట్ కామెంట్స్ చేశారు.
పిల్లల నుంచి పెద్దల దాకా అందరూ కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని, కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు.

# ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తెలంగాణ

**ప్రభుత్వ ప్రైవేటు- భాగస్వామ్యంతో ఆర్థిక వ్యవస్థ పురోగతి**

**ఇతర నగరాలకన్నా హైదరాబాద్‌లో 56శాతం వృద్ధిరేటు**

**సిటిజన్‌గ్లోబల్ కేపబిలిటీసెంటర్ ప్రారంభోత్సవంలో శ్రీధర్ బాబు**




హైదరాబాద్: గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు. అమెరికాకు చెందిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సిటిజన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ను మంత్రి ప్రారంభించిన సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. ఢిల్లీ, చెన్నైలాంటి మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో 56 శాతం వృద్ధి రేటు ఉంది. ఈ క్రమంలో తెలంగాణ దేశంలో 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదిగేందుంకు చేస్తున్న ప్రయత్నానికి దోహదపడుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం బలమైన ప్రభుత్వ ప్రైవేటు- భాగస్వామ్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్‌ను సంస్థలు లీజుకు తీసుకున్నాయి. ఆమ్జెన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియట్, సిగ్నాలాంటి అంతర్జాతీయ సంస్థలు నగరానికి వచ్చాయి. ఏడాది వ్యవధిలో 70కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌లు ఏర్పాటయ్యాయి. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటు-ంది. పెట్టు-బడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని శ్రీధర్‌బాబు అన్నారు. అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ సేవల దిగ్గజం సిటిజన్ ఫైనాన్షియల్ గ్రూప్ తాజాగా హైదరాబాదులో టెక్ కంపెనీ కాగ్నిజెంట్ తో జతకట్టి తన గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాదులోని కాగ్నిజెంట్ క్యాంపస్ లోపలే ఉంటుందని కంపెనీ పేర్కొంది. వాస్తవానికి ఇదొక ఇన్నోవేషన్ హబ్ మాదిరిగా వర్క్ చేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ జీసీసీ ఏర్పాటు- ద్వారా మార్చి 2026 నాటికి కొత్తగా 1000 హై వ్యాల్యూ కలిగిన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని వెల్లడించాయి. ఈ సెంటర్ బ్యాంకింగ్ సంస్థలకు రానున్న కాలంలో థర్డ్ పార్టీ సంస్థలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని జీసీసీ పేర్కొంది. హైదరాబాద్‌లో దాదాపు 57,000 మంది సిబ్బందిని కలిగి ఉన్న కాగ్నిజెంట్, దాని ప్లాట్‌ఫారమ్‌లైన న్యూరో, ఎ÷-లోసోర్స్‌లను ఉపయోగించి సిటిజన్స్ జీసీసీకి అదనపు శక్తిని ఇవ్వనుంది. అలాగే క్లౌడ్, డేటా, సైబర్ సెక్యూరిటీ-, ఇంటెలిజెంట్ ఆటోమేషన్ రంగాల్లో భవిష్యత్తు అవసరాలకు తగిన ఉత్పత్తులను కంపెనీ అందించనుంది. అమెరికా చెందిన సిటిజన్స్ సంస్థ, కాగ్నిజెంట్ చేతులు కలపటంపై తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగంలో ఆవిష్కరణలకు ప్రపంచ ప్రధాన కార్యాలయంగా మారిందని కాగ్నిజెంట్ ప్రతినిధి నాగేశ్వర్ చెరుకుపల్లి అన్నారు. పైగా అనేక జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ డెస్టినేషన్ గా మారింది. ప్రస్తుతం హైదరాబాదులో అత్యుత్తమ టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటమే ప్రపంచ దేశాలకు చెందిన దిగ్గజ కంపెనీలను ఆకట్టుకోవటానికి కారణంగా నిపుణులు చెబుతున్నారు.

# ప్రభుత్వాన్ని కూలుస్తామని ఎక్కడా అలేదు

సిద్దిపేట:రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలుస్తామంటూ తాను ఎక్కడా చెప్పలేదని దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయా వర్గాల వారు తమ దృష్టికి తెచ్చిన అంశాలను తమ కార్యకర్తల సమావేశం లో మాట్లాడుకున్నామని ఆయన వివరించారు. మంగళవారం సిద్దిపేటలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదిన్నరగా అన్ని రంగాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని.. దాని ఫలితమే ప్రభుత్వంపై ఈ అసంతృప్తి అని ఆయన అభివర్ణించారు. అయితే తాను బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆత్మనే.. తానే కాదు పార్టీలోని శ్రేణులంతా కేసీఆర్ ఆత్మేనని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లు ఉండాలని తమ పార్టీ అధినేత కేసిఅరే ఆకాంక్షించారన్నారు. ఎందుకంటే.. వారిపై వచ్చే వ్యతిరేకత మరో పదిహేను, ఇరవై ఏళ్ళు వరకు బిఆర్ఎస్ ఆధికారానికి ఉండడానికి ఎటువంటి ఢోకా ఉండదని తమ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పారని వివరించారు. తమ బాస్ కాంగ్రెస్ పార్టీ నేతలను ఐదేళ్లు పాలించాలని కోరుకుంటే తాము మాత్రం కూలుస్తామని ఎందుకంటామని ఆయన ఎదురు ప్రశ్నించారు. గజ్వేల్ ఇంచార్జ్‌గా తాను ఏడేళ్లు ఉన్నాను.. దీంతో ఆ సమయంలో సీఎం కేసీఆర్ సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో భూ అక్రమాలపై ఎలాంటి చర్యలకైనా తాను సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు. ప్రభుత్వం మీది.. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రి పొంగులేటి సహా, అందరు మంత్రుల అవినీతిని వెలికితీయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మంచి చేస్తే అభినందిస్తాం.. కృతజ్ఞతలు చెబుతాం.. మాకు నిధులు ఇవ్వకుంటే మాత్రం నిలదీస్తామని ప్రభాకర్ రెడ్డి కుండ బద్దలు కొట్టారు. మల్లన్నసాగర్ నిర్మాణానికి త్యాగం చేసింది తమ దుబ్బాక నియోజకవర్గ ప్రజలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 14 గ్రామాలు నిండా మునిగాయని.. తమకు నెత్తిమీద నీళ్ళ కుండా ఉన్నా తాగు, సాగు నీళ్ళు మాత్రం రావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి నుంచి కాలువలు తవ్వుకుని వేరే ప్రాంతాలకు, జిల్లాలకు నీరు తీసుకుంటుంటే తాము మాత్రం చేతులు ముడుచుకొని కూర్చుంటామా ? అని ప్రశ్నించారు. అభివృద్ధి నిధులు బడ్జెట్ సమయంలోనే ప్రతి నియోజకవర్గానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఇదే అంశాన్ని అసెంబ్లీలో తమ లాంటి ఎమ్మెల్యేలమంతా నిలదీస్తామని స్పష్టం చేశారు.

# ఈ పేస్టుతో దంతాలు తెల్లగా మారతాయట..







దంతాల ఆరోగ్యాన్ని కాపాడడంలో టూత్‌పేస్ట్ కీ రోల్ పోషిస్తుంది. దీని కోసం కాస్ట్లీ టూత్ పేస్ట్, పౌడర్ వంటివి వాడాల్సిన పనిలేదు. దంతాల సమస్య రాకుండా ఉండేందుకు మళ్ళీ డెంటల్ హాస్పిటల్స్కి వెళ్తాం. దంతాలు స్ట్రాంగ్, హెల్దీగా ఉండాలంటే దానికి కొన్ని టిప్స్ పాటించాలి. ఈ మధ్యకాలంలో వచ్చే టూత్‌పేస్టులు, పౌడర్స్ కెమికల్స్‌తో తయారవుతున్నాయి. వీటి బదులు ఇంట్లోనే మనం నేచురల్‌గా పేస్ట్, పౌడర్స్ తయారు చేయొచ్చు. అదెలానో తెలుసుకోండి.

కావాల్సిన పదార్థాలు.. ఈ పౌడర్ తయారు చేసేందుకు మూడు పదార్థాలు అవసరం. అవి పటిక, లవంగాలు, బేకింగ్ సోడా కావాలి. వీటితో పేస్టుని ఈజీగా తయారు చేయొచ్చు.


తయారీ విధానం.. ముందుగా పాన్ పెట్టి వేడి చేయాలి. ఇందులో పటిక వేసి వేడి చేయాలి. ఇది కరగనివ్వాలి. ఇప్పుడు దీనిని మిక్సీ జార్‌లో వేయాలి. పాన్‌లో ఆరు నుంచి ఎనిమిది లవంగాలు వేసి వేయించాలి. వీటిని గ్రైండర్‌లో వేసి రెండింటినీ మెత్తగా మిక్సీ పట్టాలి. ఇప్పుడు ఈ మిశ్రమంలో రెండు టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా వేసి కలపాలి. దీనిని జార్‌లో స్టోర్ చేసి వాడుకోవచ్చు.

ఈ టూత్‌పేస్టుతో లాభాలు.. ఈ పేస్టుని వాడడం వల్ల క్యావిటీస్ తగ్గుతాయి. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. దీంతో పళ్ళు తోమితే క్యావిటీస్ తగ్గుతాయి. దంతాల చుట్టూ ఉండే చిగుళ్ళు గట్టి పడతాయి.

చిగుళ్ళ రక్తస్రావం.. ఈ టూత్ పౌడర్ వాడితే చిగుళ్ళ నుండి రక్తస్రావం తగ్గుతుంది. ఎందుకంటే ఇందులో వాడే హీలింగ్ గుణాలు, లవంగాలు దంతాలను బలంగా మారుస్తాయి.

దంతాల తెలుపు.. చాలా మందికి దంతాల పసుపు రంగులోకి మారతాయి. మనం తినే ఆహారం కారణంగా పళ్ళు పసుపు రంగులోకి మారతాయి. అలాంటి సమస్యని దూరం చేసేందుకు బేకింగ్ సోడా దంతాలను తెల్లగా మారుస్తాయి. వీటితో పాటు.. ఈ పేస్టుని వాడడం వల్ల మన దంతాల్లో పేరుకుపోయిన సూక్ష్మక్రిములని దూరం చేసి నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బేకింగ్ సోడా నురగని తీసుకొస్తుంది. అందుకే ఈ పేస్టుని వాడొచ్చు. దీని వల్ల దంతాలలో ఉన్న సూక్ష్మ క్రిములు దూరమవుతాయి. ఈ పేస్టులో లవంగాల గుణాలు ఉన్నాయి. కాబట్టి, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్‌ని దూరం చేసే యాంటీ సెప్టిక్‌గా పనిచేస్తాయి. ఈ కారణంగానే చాలా బ్రాండెడ్ టూత్‌పేస్టు, మౌత్ వాషెస్‌లో లవంగాలు వాడతారు. మీరు ఎప్పుడు ఫుడ్ తిన్నా ఉదయం, సాయంత్రం రెండు సార్లు పళ్ళు తోమడం అలవాటు చేసుకోండి. దీంతో మీ దంతాలు క్లీన్ అవుతాయి. దంతాలు పసుపు రంగులోకి మారకుండా ఉంటాయి.

# మేకప్ నుంచి మీ చర్మాన్ని రక్షించుకోవడానికి..

మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

సరైన బేస్ ఎంచుకోండి.. మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్,క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కుసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.

హానికరమైన పదార్థాలకు దూరంగా ఉండండి.. మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను





ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.

మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. ఒక కాటన్ ప్యాడ్‌పై ఈ రిమూవర్‌ను వేసి ముఖమంతా అప్లై చేయాలి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపోతుంది. అప్పుడు తొలగించడం సులభమవుతుంది. ఆ తర్వాత.. ఒక టీస్పూన్ కొబ్బరినూనెను చేతుల్లోకి తీసుకొని ముఖానికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు.

తేమనందించండి.. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజసిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. తద్వారా చర్మం పొడిబారిపోతుంది. ఇలాంటప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శుభ్రం చేసుకున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్.. వంటివీ ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు తోడ్పడతాయి.








# వండిన తర్వాత మాత్రమే తినాలి..

పచ్చి కూరగాయలు తింటే.. ఆరోగ్యానికి మంచిదా..? ఉడకబెట్టిన కూరగాయలు తింటే.. మంచిదా? అనే ప్రశ్న చాలామందికి ఉంటుంది. చాలామంది పచ్చికూరగాయల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయనే ఉద్దేశంతో.. పచ్చికూరగాయలు తింటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఉంటారు. కొన్ని కూరగాయలు వండితే.. వాటిలోని పోషకాలు తగ్గుతాయి. అయితే, కొన్ని కూరగాయలు ఉడికిస్తే.. అవి ఆరోగ్యంగా మారతాయి. వాస్తవానికి, అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, వండిన ఆహారంతో కూడిన ఆరోగ్యకరమైన డైట్ అనుసరించే వ్యక్తులు పచ్చి ఆహారాన్ని అనుసరించే వారి కంటే ఎక్కువ పోషకాలను గ్రహించారు. కొన్ని ఆహార పదార్థాలు కచ్చితంగా ఉడకబెట్టి తినాలని నిపుణులు అంటున్నారు. పాలకూర.. పాలకూర పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పొచ్చు. పాలకూరలో దాదాపు 13 రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్ ముప్పు నుంచి రక్షిస్తాయి. పాలకూరలో ఆక్సాలిక్ యాసిడ్ కూడా ఉంటుంది, ఇది ఐరన్, కాల్షియం శోషణను అడ్డుకుంటుంది. ఆక్సాలిక్ యాసిడ్ అధిక ఉష్ణోగ్రతల వద్ద విచ్ఛిన్నమవుతుంది, ఇది పోషకాల శోషణను సులభతరం చేస్తుంది. పాలకూర పచ్చిగా తినడం కంటే.. ఉడకబెట్టి తినడమే మంచిది.

చిలగడదుంప.. హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రకారం, చిలగడదుంపలను ఉడకబెట్టడం వల్ల బీటా-కెరోటిన్ స్థాయిలు ఎక్కువవుతాయి. అంతేకాదు, దీనిలోని పోషకాలు శరీరం మరింత సమర్థవంతంగా గ్రహించుకుంటుంది. అందుకే చిలగడదుంపను ఉడకబెట్టి తింటేనే మంచిదని నిపుణులు అంటున్నారు.

పుట్టగొడుగులు.. పుట్టగొడుగులలో ఎర్గోథియోనిన్ అనే యాంటీఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటుంది. ఇది పుట్టగొడుగులు ఉడికించినప్పుడు విడుదల అవుతుంది. ఈ యాంటీఆక్సిడెంట్లు "ఫ్రీ రాడికల్స్" విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి శరీర కణాలను రక్షిస్తుంది. గ్రీన్ బీన్స్‌లో లెక్టిన్లు ఉంటాయి, ఇది వివిధ జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. వీటిని ఉడికిస్తే.. లెక్టిన్‌లు న్యూట్రల్ అవ్వడమే కాదు.. త్వరగా జీర్ణం అవుతాయి, యాంటీఆక్సిడెంట్ కంటెంట్ మెరుగుపడుతుంది, రుచి కూడా పెరుగుతుంది న్యూట్రిషన్ రీసెర్చ్ జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం.. వంకాయను ఉడికిస్తే.. దానిలో పోషకాలు బైల్ యాసిడ్‌లతో కలిసి బంధించబడతాయి. లివర్ కొలెస్ట్రాల్‌ను మరింత సులభంగా విచ్ఛిన్నం చేస్తుంది.

# బియ్యంపిండిని ఇలా అప్లై చేస్తే ఫేస్ గ్లాసీ స్కిన్‌లా మెరుస్తుంది..






పాలు.. ఇవి ఆరోగ్యానికి మాత్రమే మంచిదని చాలా మంది అనుకుంటారు. అయితే, పాలని వాడడం వల్ల అందం కూడా మెరుగవుతుంది. అందులో ముఖ్యంగా బియ్యపిండి. ఈ రెండింటిని కలిపి రాస్తే ఫేస్ క్లీన్ అయి మంచి గ్లో వస్తుంది. అంతే కాకుండా గ్లాసీ స్కిన్ మీ సొంతమవుతుంది. మరి ఈ రెండింటితో కలిపి ఫేస్ మాస్క్‌ని రెడీ చేసుకోవచ్చు.

బియ్యం పిండి.. కొరియన్ స్కిన్ కేర్‌లో రైస్, రైస్ ఫ్లోర్ చాలా ముఖ్యం. ఈ రైస్ పాడర్‌ని సరైన విధంగా రాస్తే స్కిన్ మెరుస్తుంది. బియ్యం పిండిలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇవి చర్మంలో తేమని అలానే ్నంచుతుంది. బియ్యం పిండిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా స్కిన్ ఇన్ఫెక్షన్‌ని దూరం చేస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ కణాల డ్యామేజ్‌ని దూరం చేస్తాయి. ఇది ముడతలని తగ్గిస్తుంది.

పాలు.. పాలలో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. పాలు మంచి హైడ్రేటర్. చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి. చర్మం పొడిబారినట్లు అనిపిస్తే ముఖానికి పాలు రాయాలి. పాలలో యాంటీ ఆక్సిడెంట్స్ చర్మంపై ముడతలు, వయస్సు తాలుకూ మచ్చల్ని తగ్గిస్తాయి. పాలలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇది స్కిన్ ఇన్ఫెక్షన్స్‌ని దూరం చేస్తాయి. పాలలోని యాంటీ ఆక్సిడెంట్స్ సూర్యుని నుంచి వచ్చే హానికర యూవీ కిరణాల నుండి చర్మాన్ని కాపాడుకోవచ్చు. మొటిమలు వంటి చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి.

మాస్క్ ఎలా చేయాలంటే.. ఈ మాస్క్ ఎలా చేయాలంటే ముందుగా గ్లాసు పాలు తీసుకోండి. ఫ్యాట్ మిల్క్ అయితే మంచిది. ఆ తర్వాత ఓ గిన్నెలో మూడు టీ స్పూన్ల బియ్యపిండి వేసి సరిపడా పాలు వేసి వేడి చేయాలి. ఇది చక్కగా క్రీమ్ అయ్యే వరకూ అలానే ఉంచండి. కలుపుతూనే ఉండాలి. అడుగంట కుండా చూసుకోండి. ఇప్పుడు ముఖాన్ని క్లీన్ చేసి ముఖానికి అప్లై చేయాలి. 15 నిమిషాల తర్వాత క్లీన్ చేయాలి. ఇలా చేయడం వల్ల మచ్చలు తగ్గి చర్మాన్ని గ్లాసీ స్కిన్ ఉండేలా చేస్తుంది. అయితే, మీకు ఏదైనా అలర్జీ ఉంటే ముందుగా స్కిన్ స్పెషలిస్ట్‌ని కలిసి సలహా అడగాలి. అదే విధంగా మీరు ప్యాచ్ టెస్ట్ చేశాకే ఈ ప్యాక్ ట్రై చేయడం మంచిది. మీకు ఓకే అనుకుంటే ప్యాక్ అప్లై చేసి క్లీన్ చేయండి.

# పిల్లల్ని ఇలా చదివిస్తే ఫుల్ మార్కులొస్తాయి..





చాలా మంది పేరెంట్స్ పిల్లలు ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని ఆరాటపడతారు. అందుకోసం పిల్లల్ని ఇంట్లో చదివిస్తారు. ఇంట్లో పిల్లలు బాగా చదివినా పిల్లలకి పరీక్షల్లో ఎక్కువ మార్కులు రావు. దాంతో పిల్లలకి పరీక్షలంటే పెద్దలే ఎక్కువగా భయపడతారు. ఎగ్జామ్స్ డేట్ వచ్చినప్పట్నుంచి ఎగ్జామ్స్, రిజల్ట్ టైమ్ వరకూ వారు పడే టెన్షన్ అంత ఇంత కాదు. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే కచ్చితంగా పిల్లలు ఎగ్జామ్స్‌లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటారు.

క్రమశిక్షణ.. పిల్లలు మార్కులు తెచ్చుకోవాలంటే బాగా చదివితే సరిపోదు. పిల్లలకి క్రమశిక్షణ ఉండేలా చూసుకోవాలి. అది వారి బ్రెయిన్‌పై కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. దీని వల్ల వారి జ్ఞాపకశక్తిని మెరుగ్గా చేస్తుంది. అదే విధంగా, ప్రతి పనికి ఓ టైమ్పెట్టండి. చదవడానికి ఓ టైమ్, తినడానికి ఓ టైమ్ ఆడుకోవడం, నిద్రపోవడం, ఇలా ప్రతి పనికి ఓ పని పెట్టండి. దీని వల్ల వారు నేర్చుకున్న ప్రతి ఒక్క పనిని కచ్చితంగా గుర్తుపెట్టుకుంటారు.

గోల్.. పిల్లలకి చిన్నతనం నుంచి మంచి లక్ష్యాలు ఉండేలా చూసుకోండి. వారి అభిరుచి ఏంటో తెలుసుకుని వారు ఏమనుకోవాలనుకుంటున్నారో కనుక్కుని అందుకు తగ్గట్లుగా వారు ఎదిగేలా మీరు వారిని ట్రెయిన్ చేయండి. ఆయా రంగాల్లో ఎక్స్‌పర్ట్స్ గురించి చెప్పడం, వారి గోల్స్ రీచ్ అవ్వడానికి ఏమేం చేశారో తెలియజేయాలి. దీని వల్ల వారికి ముందు నుంచే సరైన అవగాహన ఉంటుంది

టైమ్.. టైమ్ కూడా చాలా ముఖ్యం. మనం ఎంత బాగా టైమ్‌ని వాడితే రిజల్ట్ అంత బావుంటుంది. అంతే కానీ, ఎక్కువసేపు చదివితే ఎక్కువగా మార్కులు వస్తాయని అనుకోవద్దు. కచ్చితంగా వారికి మధ్యమధ్యలో బ్రేక్ ఇవ్వాలి. వారికి కొంత సమయం చదవాలి. కొద్దిసేపు బ్రేక్ తీసుకోండని చెప్పండి. ఈ లోపు వారు ఏమేం చదువుకోవాలో ముందుగానే ఓ టైమ్‌ని ప్రిపేర్ చేసుకుంటారు...

మంచి వాతావరణం.. పిల్లలు మంచి ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా చూడండి. వారు చదువుకునేటప్పుడు ఎలాంటి శబ్దాలు, గొడవలు లేకుండా చూడండి. దీంతో వీరు ఏకాగ్రత కోల్పోకుండా చదువుకుంటారు. పిల్లలు చదివేటప్పుడు ఎక్కువ సౌండ్ లేకుండా చూడండి.

షార్ట్ కట్స్.. నేటి కాలంలో ఇంటర్నెట్‌లో షార్ట్‌కట్స్ గురించి చెబుతున్నారు. ఇది ముందుగా మీరు తెలుసుకుని ఈజీగా వారు అర్థమయ్యే విధంగా షార్ట్ కట్స్ ఉపయోగించేలా చూడండి. దీంతో వారు త్వరగా మర్చిపోరు. పరీక్షల్లో కూడా మార్కులు ఎక్కువగా వస్తాయి.

# పెరుగులో కలిపి తింటే బెల్లీ ఫ్యాట్ తగ్గుతుందట..




పెరుగులో ఈ పొడి కలిపి తింటే బెల్లీ ఫ్యాట్, బరువు తగ్గుతుందట..

పెరుగు ఆరోగ్యానికి చాలా మంచిది. రెగ్యులర్‌గా వీటిని తినడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అయితే, పెరుగు తినడం వల్ల బెల్లీ ఫ్యాట్‌ని కూడా తగ్గించుకోవచ్చు. బరువు కూడా తగ్గుతారు. దానికోసం పెరుగులో జీలకర్ర కలిపి తింటే చాలా మంచి బెనిఫిట్స్ ఉంటాయని చెబుతున్నారు నిపుణులు. అసలు ఇది ఎలా పనిచేస్తుందో చూద్దాం.

పెరుగు, జీలకర్ర.. పెరుగు, జీలకర్రని ప్రతి ఒక్కరూ ఇళ్ళల్లో వాడతారు. ఇవి రెండూ ఆరోగ్యానికి మంచివే. పెరుగులో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ కొవ్వుని బరువు తగ్గడానికి చాలా మంచిది. జీలకర్రలో జీవక్రియలో బలంగా చేసి ఫ్యాట్‌ని తగ్గిస్తుంది. అందుకే జీలకర్ర నీరు తాగడం మంచిది. పెరుగు, జీలకర్రని కలిపితే అందులోని పోషకాలు రెంట్టింపు అవుతాయి. అందుకే కొద్దిగా పెరుగులో కొద్దిగా జీలకర్ర వేయాలి. దీనిని అలా అయినా వేయొచ్చు. లేదా పొడిలా చేసి వేయాలి. రెండు వేర్వేరు తినడం కంటే రెండింటిని కలిపి తింటే చాలా వరకూ బరువు తగ్గుతారని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అధ్యయనంలో తేలింది. పెరుగులో జీలకర్రని కలిపితే ఫ్యాట్ ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కొలెస్ట్రాల్‌ని పెంచే ట్రైగ్లిజరైడ్స్‌ని తగ్గించడంలో కూడా ఇది మంచిది. ఇది డయాబెటిస్‌ని తగ్గిస్తుంది. వీటి కారణంగానే బరువు పెరుగుతారు. కాబట్టి, పెరుగు జీలకర్ర వీటిని తగ్గిస్తాయి.

జీర్ణక్రియ.. ఈ రెండింటిని కలిపి తింటే జీర్ణ సమస్యలకు కూడా దూరమవుతాయి. పెరుగు మంచి బ్యాక్టీరియాని పెంచుతుంది. ఈ రెండూ గ్యాస్ అసిడిటీ సమస్యల నుంచి బయటపడేందుకు హెల్ప్ చేస్తాయి. పెరుగు జీర్ణమవ్వడానికి కొంత సమయం పడుతుంది. అందుకే రాత్రుళ్ళు పెరుగు తినకుండా ఉండడం మంచిదని ఆయుర్వేదం చెబుతుంది. అయితే, ఇందులో జీలకర్ర కలిపి తింటే త్వరగా జీర్ణమవుతుంది. ముఖ్యంగా జీలకర్ర పొడిని కలిపి తింటే మంచిది.



